

తెలంగాణ జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు చేపట్టిన నిరసన నిరవధిక సమ్మె నేటికీ 16వ రోజుకు చేరుకుంది.

జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

WANTED


సమాజంలో ప్రజాధారణ పొందుతున్నజన సంఘర్షణ దిన పత్రికలో పని చేయుటకు మండల. జిల్లా స్థాయిలో రిపోర్టర్స్ కావలెను.అనుభవం కలవారికి ప్రాధాన్యత కలదు, కొత్తవారికి అవకాశం కలదు

నిజామాబాద్ | శుక్రవారం 30 - 10 - 2026 | సంపుటి : 03 | సంచిక : 266 | పేజీలు : 8 | వెల రూ. 8.00/- | ఎడిటర్ : రాచమల్లు మాధవి

Published From: Srikakulam, Parvathipuram Manyam,Vizianagaram,Visakhapatnam,Alluri Sitharama Raju,Anakapalli,Kakinada,East Godavari ,Konaseema,Eluru,West Godavari,NTR,Krishna,Guntur,Bapatla,Nellore,Prakasam,Kurnool,Nandyal,Sri Sathya Sai,YSR,Annamayya,Tirupati,Chittoor

ఎవరికి ఎంత..





ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

అర్నబ్ తుపాను కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని, నష్టపోయిన చివరి వ్యక్తికి కూడా న్యాయం జరిగేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. తుపాను అనంతర సహాయక చర్యలు, నష్టపరిహారంపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుపాను బాధితుల కోసం ప్రభుత్వం భారీ ప్యాకేజీని ప్రకటించింది. ఇళ్లు, పంటలు, పశువులు, వ్యాపారాలు నష్టపోయిన వారికి పూర్తిస్థాయిలో అండగా నిలుస్తామని, వీలైనంత వేగంగా పరిహారం అందించి వారిని తిరిగి నిలబెడతామని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం ప్యాకేజీ పారదర్శకంగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సాయం అందుతుందని సీఎం తెలిపారు. తక్షణ సహాయం కింద తుపాను ప్రభావిత కుటుంబాలకు నిత్యావసరాలు, ఆర్థిక సాయం అందించనున్నట్లు వెల్లడించారు.

తక్షణ సహాయం మరియు ఇళ్ల నష్టపరిహారం

తుపాను కారణంగా ఇళ్లలోకి నీరు చేరిన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం.

మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు 50 కేజీల బియ్యం.

ప్రతి కుటుంబానికి కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ చక్కెర, కేజీ బంగాళదుంపలు ఉచితంగా పంపిణీ.

తక్షణ ఖర్చుల కోసం ఒక్కో కుటుంబానికి రూ. 1000 నుంచి గరిష్టంగా రూ. 3000 వరకు ఆర్థిక సహాయం.

తుపాను కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా.

పాక్షికంగా ఇల్లు దెబ్బతింటే రూ. 10,000 ఆర్థిక

- అర్నబ్ తుపాను బాధితుల కోసం ఏపీ ప్రభుత్వం భారీ పరిహార ప్యాకేజీ
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు, ఇళ్ల నష్టానికి ఆర్థిక సాయం
- వ్యవసాయ, ఉద్యాన పంటలకు హెక్టారుకు రూ. 35,000 వరకు పరిహారం
- తుఫాను నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక, కేంద్ర బృందాన్ని కోరిన సీఎం
- ప్రతీ బాధితుడికి పారదర్శకంగా సాయం అందిస్తామని చంద్రబాబు హామీ





పులివెందులలో క్లీన్‌స్వీప్

ఏకగ్రీవాలతోనే 130 మండల పరిషత్‌లు కూటమి ఖాతాలో

స్థానిక పోరులో అధికార కూటమికి భారీ ఆధిక్యం


రాష్ట్రవ్యాప్తంగా 2,043 ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం

ఏకగ్రీవాల్లో 95 శాతం స్థానాలు కూటమి కైవసం

జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో వైసీపీకి చుక్కెదురు

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ (ఎంపీటీసీ) ఎన్నికల్లో అధికార టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఏకగ్రీవాల్లో ప్రభంజనం సృష్టించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం రాత్రి ఏకగ్రీవమైన ఎంపీటీసీల వివరాలను వెల్లడించింది. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 1,985 స్థానాలు ఏకగ్రీవమైనట్లు ఎస్ఈసీ తెలిపింది. వీటిలో సింహభాగం కూటమి ఖాతాలోకే చేరాయి. మరో 58 ఎంపీటీసీ స్థానాలు కూడా కూటమి పరం కానున్నాయని అంచనా వేస్తున్నారు. మొత్తం 9,829 ఎంపీటీసీ స్థానాలకు గాను 20.78 శాతం, అంటే 2,043 స్థానాలు ఏకపక్షంగా ముగిశాయి. వీటిలో అధికార కూటమి ఏకంగా 1,934 స్థానాలను (94.66 శాతం) కైవసం చేసుకుంది. ఇందులో టీడీపీ 1,781, జనసేన 101, బీజేపీ 52 స్థానాలను దక్కించుకున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ కేవలం 93 స్థానాలకే పరిమితం కాగా, ఇతరులు 16 చోట్ల విజయం సాధించారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై కూటమి భారీ ఆధిక్యం సాధించింది. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలోని 7 మండలాల్లోని 65 ఎంపీటీసీ



హసీనా దేశం వీడిన వీడియో వెనుక ఏం జరిగింది?



- బంగ్లాదేశ్ మాజీ వైమానిక అధికారి తహసీఫ్ సొరీ మృతదేహం తురాగ్ నదిలో లభ్యం
- అక్టోబర్ 27న కనిపించకుండా పోయిన 28 ఏళ్ల తహసీఫ్
- షేక్ హసీనా దేశం విడిచిన వీడియోతో అతడికి సంబంధం ఉందని ప్రచారం
- హత్య చేశారని బంధువు ఆరోపణ
- వీడియోను తహసీఫ్ స్వయంగా చిత్రీకరించాడా అన్నది అధికారికంగా కాని నిర్ధారణ
- మృతదేహంపై బయటకు కనిపించే గాయాలు లేవని తెలిపిన పోలీసులు

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

బంగ్లాదేశ్‌లో సంచలనం రేపిన ఘటన వెలుగులోకి వచ్చింది. మాజీ ప్రధాని షేక్ హసీనా దేశం విడిచిపోతున్న వీడియోతో సంబంధం ఉందని ప్రచారంలోకి వచ్చిన మాజీ వైమానిక దళ అధికారి కేఎం తహసీఫ్ సొరీ (28) నదిలో శవమై కనిపించాడు. ఢాకాలోని తురాగ్ నదిలో బుధవారం అతడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు.

హెచ్చరికలను ఎగతాళి చేశారు

అర్నబ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే

బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా

రెండు రోజుల్లో 100% విద్యుత్ పునరుద్ధరణే లక్ష్యమని ప్రకటన

రూ.4600 కోట్ల ప్రాథమిక నష్టం జరిగిందని కేంద్రానికి నివేదిక

నష్టపోయిన రైతులకు పరిహారం, పునరావాస శిబిరాల నుంచి వెళ్లేవారికి ప్రత్యేక ప్యాకేజీ

ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

"తుపానును మనం పూర్తిగా నివారించలేం. కానీ, మనకు ఉండే ప్రత్యేక పరిస్థితుల్లో దాన్ని సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించాలి. అర్నబ్ తుపానును సమర్థవంతంగా ఎదుర్కొని ఎవరికీ ఇబ్బంది

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది

నగరి ఛైర్మన్ పీఠాన్ని కుట్రతో ఏకగ్రీవం చేసుకున్నారన్న రోజా

ఛైర్మన్ ఏకగ్రీవంపై హైకోర్టులో పిటిషన్ వేశామని వెల్లడి

టీడీపీకి తొత్తుగా మున్సిపల్ కమిషనర్ వ్యవహరించారని ఆరోపణ



ఆంధ్రప్రదేశ్, జన సంఘర్షణ :

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే వారు కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా తీవ్రంగా విమర్శించారు. నగరి మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె బైక్ ర్యాలీ, ఓపెన్ టాప్ వాహన ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ అధికార

పులివెందులలో క్లీన్‌స్వీప్



స్థానాలకు గాను, 64 స్థానాలను కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. అలాగే, కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న 413 స్థానాలకు గాను కూటమి 338 స్థానాలు సాధించగా, వైసీపీ కేవలం 9 స్థానాలకే పరిమితమైంది. పల్నాడు జిల్లాలోనూ ఇదే హవా కొనసాగింది. అక్కడ 419 స్థానాలకు గాను 382 ఏకగ్రీవం కాగా, వాటిలో అత్యధికం కూటమికే దక్కాయి. ఈ ఏకగ్రీవ ఫలితాలతో రాష్ట్రంలోని 659 మండల పరిషత్‌లలో సుమారు 130 పరిషత్‌లు పోలింగ్ జరగకుండానే కూటమి ఖాతాలో చేరనున్నాయి. కాగా, కొన్ని ప్రాంతాల్లో, ముఖ్యంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో టీడీపీ, వైసీపీ మధ్య కుదిరిన అవగాహన మేరకు కొన్ని స్థానాలను పంచుకున్నట్లు సమాచారం.

హసీనా దేశం వీడిన వీడియో వెనుక ఏం జరిగింది?

అంతకుముందు రోజు అతడు కనిపించకుండా పోయాడు. ఈ మరణం వెనుక అనుమానాలున్నాయని అతడి బంధువులు ఆరోపించడంతో ఈ ఘటన తీవ్ర చర్చకు దారితీసింది. అయితే, అతడిది హత్యా? ప్రమాదవశాత్తూ మునిగిపోయాడా? అన్నది ఇంకా తేలలేదు.



హసీనా దేశం విడిచిన వీడియోతో సంబంధం ఏంటి? : 2024 ఆగస్టు 5న బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి దేశం విడిచివెళ్లారు. ఆమె సైనిక విమానంలో బయలుదేరిన దృశ్యాలు అప్పట్లో సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. ఆ వీడియోను చిత్రీకరించిన వ్యక్తిగా తహసీఫ్ పేరు తెరపైకి వచ్చింది. అయితే, అతడే వీడియో తీశాడా? లేక వేరొకరు చిత్రీకరించిన దాన్ని మాత్రమే షేర్ చేశాడా? అనే విషయంలో అధికారిక నిర్ధారణ లేదు.

'నా సోదరుడిని చంపేశారు'.. బంధువు సంచలన ఆరోపణలు : తహసీఫ్ మరణంపై అతడి బంధువు మోష్మెకా జహాన్ తీవ్ర ఆరోపణలు చేశారు. హసీనా దేశం విడిచిన వీడియోను షేర్ చేసిన కారణంగా తహసీఫ్ వేధింపులకు గురయ్యాడని, చివరకు అతడిని హత్య చేశారని ఆమె సోషల్ మీడియాలో పేర్కొన్నారు. వీడియోను అతడు స్వయంగా చిత్రీకరించలేదని, మరో అధికారి తీసిన దాన్ని పొరుడిగా షేర్ చేశాడని ఆమె పేర్కొన్నారు. వైమానిక దళం నుంచి పదవీ విరమణ చేసిన తర్వాత కూడా అతడిని నిఘా అధికారులు అనుసరిస్తున్నారని, మానసిక వేధింపులు కొనసాగాయని ఆమె పేర్కొన్నారు.

నదిలో ఎలా కనిపించాడు? : పోలీసుల సమాచారం ప్రకారం.. తహసీఫ్ మృతదేహం ఢాకాలోని ఉత్తరఖాన్ ప్రాంతం సమీపంలో తురాగ్ నదిలో లభించింది. అతడి జేబులో ఉన్న ఐఫోన్ ఆధారంగా గుర్తింపును నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఢాకాలోని షహీద్ సుహ్రావర్ది మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక పరిశీలనలో శరీరంపై బయటకు కనిపించే గాయాలు లేవని పోలీసులు తెలిపారు. తొలుత నీటిలో మునిగిపోవడం మరణానికి కారణమై ఉండవచ్చని అనుమానించినప్పటికీ, అసలు కారణం పోస్టుమార్టం నివేదిక తర్వాతే తెలుస్తుందని స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ హోంమంత్రి సలాహుద్దీన్ అహ్మద్ కూడా విచారణ, పోస్టుమార్టం వివరాలు వచ్చిన తర్వాతే ఈ ఘటనపై మాట్లాడతామని తెలిపారు.

వైమానిక దళం నుంచి ఎందుకు వైదొలిగాడు? : తహసీఫ్ వైమానిక దళం నుంచి పదవీ విరమణ చేసిన అంశం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. హసీనా దేశం విడిచిన వీడియో వివాదంతో అతడి వైదొలగడానికి సంబంధం ఉందంటూ గతంలో ప్రచారం జరిగింది. అయితే, బంగ్లాదేశ్ సైనిక ప్రజాసంబంధాల విభాగం గతంలో విడుదల చేసిన ప్రకటనలో అతడి పదవీ విరమణ నిబంధనల ప్రకారం జరిగిందని, ఇతర ఆరోపణలతో సంబంధం లేదని పేర్కొంది. ప్రస్తుతం తహసీఫ్ మరణానికి గల కారణం, ఇందులో ఇతరుల ప్రమేయం ఉందా అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ సభ్యుల ఆరోపణలు నిజమా కాదా అన్నది దర్యాప్తులో తేలాల్సిందే. పోస్టుమార్టం నివేదిక, పోలీసుల తదుపరి విచారణ ఈ కేసులో కీలకం కానున్నాయి.

చంద్రబాబును మెచ్చుకున్న కేటీఆర్



తెలంగాణ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు కురిపించారు. తెలంగాణలో కరవు పరిస్థితులపై స్పందిస్తూ, పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆయన ప్రశంసించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. తెలంగాణ కంటే ఏపీలో ఎక్కువ కరవు ఉన్నప్పటికీ, చంద్రబాబు పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించారని కేటీఆర్ అన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపీ, కర్ణాటకలో లేని కరవు తెలంగాణలోనే ఎందుకు వచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇది '30 శాతం కమీషన్ సర్కార్' అని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని కూడా తెలిపారు. ఇదే సమయంలో, గతంలో తనపై చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి కొండా సురేఖ క్షమాపణ చెప్పడంపై కేటీఆర్ స్పందించారు. 'నిజం నిలకడ మీద తేలుతుంది' అని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ ఏం చెప్పారో ఇంకా పూర్తిగా చూడలేదని, ఆ వివరాలు చూశాక లీగల్ టీమ్‌తో చర్చించి తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇటీవల ఒక పత్రిక కూడా క్షమాపణ చెప్పిందని గుర్తుచేశారు. ముమ్మందు తనపై ఫార్ములా-ఈ రేస్, విద్యుత్ కుంభకోణం వంటి తప్పుడు ఆరోపణలు చేసిన ప్రతి ఒక్కరూ పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని ఆయన అన్నారు. కాగా, అంతకుముందు మంత్రి కొండా సురేఖ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో భాగంగా, ప్రతిపక్షాన్ని విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని, కేటీఆర్‌ను వ్యక్తిగతంగా బాధపెట్టే ఉద్దేశం తనకు లేదని ఆమె స్పష్టం చేశారు.

ఎవరికి ఎంత..

సహాయం.

వ్యాపారాలు, జీవనోపాధికి చేయూత
చిన్న కిరాణా షాపులు, రెస్టారెంట్లు, సర్వీస్ షాపులకు రూ. 25,000.
చేతివృత్తుల వారికి జీవనోపాధి నష్టానికి రూ. 25,000.
తోపుడు బండ్లకు రూ. 20,000.
ఎంఎస్ఎంఈ పరిశ్రమలు (రూ. 40 లక్షల టర్నోవర్ వరకు): రూ. 50,000.
పరిశ్రమలు (రూ. 40 లక్షల నుంచి రూ. 1.5 కోట్ల టర్నోవర్): రూ. 1 లక్ష.
పరిశ్రమలు (రూ. 1.5 కోట్ల టర్నోవర్ పైబడినవి): రూ. 1,50,000.
దెబ్బతిన్న ద్విచక్ర వాహనానికి రూ. 3000
దెబ్బతిన్న ఆటోకు రూ. 10,000.

మత్స్యకారులకు నష్టపరిహారం
వలలు పాక్షికంగా దెబ్బతింటే మరమ్మతులకు రూ. 5000,
రీప్లేస్‌మెంట్‌కు రూ. 10,000.
మెకనైజ్డ్ కాని బోటు, వలలు పూర్తిగా దెబ్బతింటే రూ. 20,000.
మెకనైజ్డ్ బోటు, వలలు పూర్తిగా దెబ్బతింటే రూ. 25,000.
చేపల చెరువుల పునరుద్ధరణకు రూ. 18,000.



పశు నష్టపరిహారం
ఆవు/గేదె మరణిస్తే: రూ. 50,000
దూడలకు: రూ. 25,000
గొర్రె/మేక: రూ. 7,500
కోడికి రూ. 100 (ఒక లబ్ధిదారునికి గరిష్ఠంగా రూ. 10,000).
పశువుల షెడ్ దెబ్బతింటే: రూ. 5,000.

వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టపరిహారం (హెక్టారుకు)
రూ. 75,000: తమలపాకు
రూ. 35,000: అరటి, పసుపు, యమ్, మిరప, జామ, బొప్పాయి, మామిడి, కాఫీ, యాపిల్ బేర్, సపోటా, కాజు, డ్రాగన్ ఫ్రూట్.
రూ. 25,000: పత్తి, వేరుశనగ, వరి, కూరగాయలు, టమాటో, పూలు, ఉల్లి, పుచ్చ, నర్సరీ, దానిమ్మ, కొత్తిమీర.
రూ. 25,000: చెరకు (మొదటి పంట)
రూ. 15,000: సజ్జ, మినుములు, పెసలు, మొక్కజొన్న, రాగి, కంది, నువ్వులు, సోయాబీన్, పొద్దుతిరుగుడు, పొగాకు, జనుము, కొర్ర, సామ.
ఆయిల్ పామ్, కొబ్బరి: ఒక్కో చెట్టుకు రూ. 1500

యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు : ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "నా మొదటి ప్రాధాన్యత ప్రాణనష్టాన్ని నివారించడం. అయినప్పటికీ ఐదుగురు మరణించడం బాధాకరం. వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి" అని అన్నారు. మూడు రోజుల్లో ఎనిమిది సార్లు సమీక్షలు నిర్వహించి, టెక్నాలజీని వాడుకుని అధికార యంత్రాంగాన్ని సమాయత్తం చేయడం వల్లే నష్టాన్ని తగ్గించగలిగామని తెలిపారు. తుపాను తీరం దాటిన అయిన వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించామన్నారు. రెండు, మూడు రోజుల్లో కోనసీమ, పశ్చిమ గోదావరి మినహా అన్ని జిల్లాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామన్నారు. రోడ్లపై పడిన చెట్లను తొలగించి రవాణాకు అంతరాయం లేకుండా చేశామని, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని వివరించారు. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను కేంద్రానికి పంపి, కేంద్ర బృందాన్ని పంపమని కోరినట్లు తెలిపారు. రేపు, ఎల్లుండి క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి, బాధితులకు భరోసా కల్పిస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బాధ్యత గల ప్రభుత్వంగా ప్రజల కష్టాల్లో సర్వశక్తులు ఒడ్డి అండగా నిలుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

పెచ్చరికలను ఎగతాళి చేశారు

లేకుండా చేసే బాధ్యత తీసుకుంటాను" అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 'అర్ణబ్' తుపాను సృష్టించిన బీభత్సం నేపథ్యంలో గురువారం ఆయన కృష్ణా, పశ్చిమ గోదావరి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ చర్యలను, భవిష్యత్ ప్రణాళికలను సుదీర్ఘంగా వివరించారు.

ముందస్తు చర్యలతో ప్రాణనష్టం తగ్గించాం : గతంలో 1977 దివిసీమ తుపాను, 1996 కోనసీమ తుపాను సృష్టించిన విధ్వంసాలను గుర్తుచేసుకున్న చంద్రబాబు, ఆ అనుభవాలతో ఈసారి పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. "ఈసారి ఒకే ఒక్క టార్గెట్ పెట్టుకున్నాను, ప్రాణనష్టం సున్నాగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నా. దురదృష్టవశాత్తు ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. టెక్నాలజీని ఉపయోగించి తుఫాను గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేశాం. రాత్రంతా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశాం. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ విభాగాలను మోహరించాం. ఏ ప్రాంతంలో ఎంత తీవ్రత ఉంటుందో నిమిష నిమిషానికి సమాచారం అందించాం. దీనివల్ల అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం" అని ఆయన వివరించారు. కొంతమంది తుపాను హెచ్చరికలను ఎగతాళి చేశారని, కానీ తీవ్రత పెరిగాక వాస్తవం గ్రహించారని అన్నారు.

30 ఏళ్ల కిందటి జ్ఞాపకాలు కళ్లముందు.. : ఈ సందర్భంగా 30 ఏళ్ల క్రితం 1996లో వచ్చిన తుఫాను నాటి భయానక పరిస్థితులను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు నా కళ్ల ముందు ఆ దృశ్యాలు ఇంకా కదలాడుతున్నాయి. అప్పుడు ప్రైవేట్ ఫ్లైట్స్ లేవు, డిఫెన్స్ విమానంలో వచ్చాను. ఆర్మీ హెలికాప్టర్ సిబ్బంది ప్రాణాపాయం ఉంటుందని నన్ను తీసుకెళ్లలేమని చెప్పినా, నేను బలవంతం చేసి వెళ్లాను. రోడ్డు మీద దిగి మత్స్యకార గ్రామాలను చూస్తే భయంకరమైన దృశ్యాలు కనిపించాయి. ముమ్మడివరం, అమలాపురంలో దిగి ప్రజలకు ధైర్యం చెప్పి, రాజమండ్రి ఆర్డీవో ఆఫీసునే సెక్రటేరియట్‌గా మార్చి, ప్రతి మండలానికి ఒక సెక్రటరీని నియమించి వారం రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకొచ్చాం. ఆనాటి పరిస్థితులతో పోలిస్తే, ఈరోజు టెక్నాలజీ సాయంతో వేగంగా స్పందించగలుగుతున్నాం" అని ఆయన తెలిపారు.

వెయ్యి మందిని పంపమని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరాను : తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15,000 విద్యుత్ స్తంభాలు దెబ్బతింటాయని అంచనా వేయగా, ఒక్క కోనసీమలోనే 8,000 స్తంభాలు నేలకూలాయని చంద్రబాబు తెలిపారు. "తుపాను తీరం దాటిన వెంటనే చెట్లను తొలగించే పనులు ప్రారంభించాం. ఈరోజు మారుమూల గ్రామాలకు కూడా రోడ్లు క్లియర్ చేశాం. విద్యుత్ పునరుద్ధరణే ఇప్పుడు మా ముందున్న ప్రధాన సవాలు. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి 1000 మంది సిబ్బందిని పంపమని కోరాను. అవసరమైతే తమిళనాడు, కర్ణాటక నుంచి కూడా అదనపు సిబ్బందిని తెప్పిస్తాం. ఎల్లుండిలోగా ప్రతి ఇంటికి 100% విద్యుత్ ఇచ్చే బాధ్యత తీసుకుంటాం" అని ఆయన హామీ ఇచ్చారు. టెలికమ్యూనికేషన్ సిగ్నల్స్‌కు అంతరాయం కలగకుండా జనరేటర్లు, డీజిల్ సిద్ధం చేసుకోవాలని ఆపరేటర్లకు సూచించినా, కొందరు నిర్లక్ష్యం చేశారని, వారికి అవసరమైతే ప్రభుత్వమే డీజిల్ ఖర్చులు భరిస్తుందని చెప్పామని అన్నారు.

నష్టపరిహారంపై స్పష్టమైన హామీ : తుపాను వల్ల ప్రాథమికంగా రూ. 4,600 కోట్లకు పైగా నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. "కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడాను. ఆయన స్వయంగా ఫోన్ చేసి శుక్రవారం కేంద్ర బృందాన్ని పంపిస్తానని చెప్పారు. ప్రాథమిక నష్టాల నివేదికను కేంద్రానికి పంపాం. కేంద్ర బృందం పర్యటన తర్వాత పూర్తిస్థాయి నివేదిక అందించి సహాయం కోరతాం" అని తెలిపారు. బాధితులకు అందించే పరిహారంపై స్పష్టత ఇస్తూ, "కొబ్బరి, ఆయిల్ పామ్ చెట్టుకు రూ. 1,500 చొప్పున పరిహారం అందిస్తాం. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు వెళ్లే ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఇతర నిత్యావసరాలతో కూడిన ప్యాకేజీతో పాటు కొంత నగదు కూడా అందిస్తాం. వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టం జరగకుండా ఆదుకుంటాం. ఈసారి పంటలకు బీమా కూడా చేయించాం కాబట్టి దిగుబడి తగ్గినా పరిహారం అందుతుంది" అని భరోసా ఇచ్చారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ, ఎన్నికలకు, సహాయక చర్యలకు సంబంధం లేదని, విపత్తు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడం తన బాధ్యత అని అన్నారు. గత 'మొంథా' తుపాను పరిహారంపై మాట్లాడుతూ, అర్హులైన ప్రతి రైతుకు నష్టపరిహారం అందిందని, ఈసారి కూడా పక్కాగా అంచనాలు వేసి త్వరలోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో తుఫానులను తట్టుకునేలా కోస్తా తీరంలోని కీలక ప్రాంతాల్లో అండర్‌గ్రౌండ్ విద్యుత్ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసే ఆలోచన ఉందని చంద్రబాబు వెల్లడించారు.

కూటమి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుంది



కూటమిపై విరుచుకుపడ్డారు. "నిజంగా దమ్ము, ధైర్యం ఉంటే పోటీ చేసి గెలవాలి కానీ, వెన్నుపోటు రాజకీయాలు చేస్తున్నారు. నగరి మున్సిపల్ చైర్మన్ పదవిని కుట్రపూరితంగా ఏకగ్రీవం చేసుకున్నారు" అని రోజా ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్ టీడీపీకి తొత్తుగా వ్యవహరిస్తూ, సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాలతో ఈ ఏకగ్రీవానికి సహకరించారని ఆమె ఆరోపించారు. స్క్రూటినీలో ఆమోదం పొందిన తమ అభ్యర్థి నామినేషన్‌ను తర్వాత ఎలా తిరస్కరిస్తారని ప్రశ్నించారు. ఈ ఏకగ్రీవాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశామని, తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని రోజా స్పష్టం చేశారు. గత రెండున్నరేళ్లుగా నగరిలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని, వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో సైకిల్‌ను తుక్కు తుక్కుగా ఓడించి, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన సన్మానం



- బాన్సువాడ కాంగ్రెస్ రాజకీయ పరిణామాలపై నాయకుల వినతి
- అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి సీనియర్ కార్యకర్తలకు న్యాయం చేస్తామని హామీ

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో / అక్టోబర్ 29 / జన సంఘర్షణ: హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పట్టు కండువా కప్పి ఘనంగా సన్మానించడంతో పాటు భగవద్గీతను బహూకరించారు.

బాన్సువాడ రాజకీయ పరిణామాలపై చర్చ : ఈ భేటీలో బాన్సువాడ నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాలు, కాంగ్రెస్ పార్టీ పరిస్థితులపై నాయకులు మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ బలోపేతం కోసం ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న సీనియర్ కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పించాలని, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.


సీనియర్ కార్యకర్తలకు న్యాయం చేస్తాం : నాయకుల విన్నపాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. బాన్సువాడలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి, పార్టీ కోసం పనిచేసిన సీనియర్ కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో !లిబాన్సువాడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్,! బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి, బోర్లం కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

- రక్తదానం.. ప్రాణదానం
- ఒక చుక్క రక్తం.. మరొకరికి పునర్జన్మ..

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/, అక్టోబర్ 29/ (జన సంఘర్షణ): పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవలను గౌరవించే ఉద్దేశంతో బోధన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం బోధన్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రక్తదానం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహాయం చేయాలనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బోధన్ ఏసీపీ శ్రీనివాస్, పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటనారాయణ, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ ఎం. రాజశేఖర్ పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. రక్తం కృత్రిమంగా తయారు చేయలేనిదని, అవసరమైన సమయంలో దాతలు అందించే రక్తమే ఎంతోమంది రోగులకు ప్రాణాధారంగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన పెంచుకొని, అర్హత ఉన్నవారు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం మానవతా విలువలను చాటిచెప్పింది. ప్రజల రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, సమాజ సేవలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో. బీఆర్ఎస్ పార్టీ నాయకుడు జక్క సంజు పటేల్, పట్టణ కౌన్సిలర్ గుమ్మల అశోక్ రెడ్డి, పవన్ కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు. రక్తదానం చేద్దాం. ప్రాణాలను కాపాడుదాం.. అమరవీరుల త్యాగాలకు ఘన నివాళులర్పిద్దాం!

మోటకొండూరులో ఇకేపీ కేంద్రం ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా-మోటకొండూర్/ అక్టోబర్ 29(జన సంఘర్షణ): మోటకొండూరు మండల కేంద్రంలో ఇకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కేంద్రం ప్రారంభం సందర్భంగా రైతుల నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, సజావుగా ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు తమ పంటను దళారులకు అమ్మి నష్టపోకుండా, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు విక్రయించుకునేలా కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భామండ్ల జయమ్మ, శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ నెమ్మరి సుబ్రహ్మణ్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావాన్ని సమిష్టిగా ఎదుర్కొందాం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, అక్టోబర్ 29(జనసంఘర్షణ): నీటి సంరక్షణే మన రక్షణ -- పర్యావరణ పరిరక్షణే భవిష్యత్తుకు భరోసా ప్రకృతి విపత్తులను ముందుగానే గుర్తించి, సమిష్టి కృషితో వాటి ప్రభావాలను తగ్గించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ప్రకృతి మనకు ప్రసాదించిన వరాలు అనేకం. వాటిలో వర్షం, నీరు, పచ్చదనం మానవ మనుగడకు అత్యంత కీలకమైనవి. అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వర్షపాతంలో అనిశ్చితి నేడు ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తరచుగా వినిపిస్తున్న పదం 'ఎల్ నినో'. దీని ప్రభావాలను అర్థం చేసుకొని, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ, ప్రభుత్వాలు, రైతులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎల్ నినో అంటే ఏమిటి? భూమధ్యరేఖకు సమీపంలోని పసిఫిక్ మహాసముద్రం మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే పెరిగి, సముద్రం-- వాతావరణ వ్యవస్థలో మార్పులు చోటుచేసుకునే ప్రక్రియను ఎల్నినో అంటారు. దీని ప్రభావంతో భారతదేశంలో నైరుతి రుతుపవనాల బలహీనతకు, కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం తగ్గడానికి, ఉష్ణోగ్రతలు పెరగడానికి అవకాశాలు ఉంటాయి. అయితే ప్రతిసారీ ఎల్నినో ఏర్పడినప్పుడు దేశమంతటా కరువు వస్తుందని భావించడం సరికాదు. దాని తీవ్రతతోపాటు ఇతర సముద్ర, వాతావరణ పరిస్థితులు కూడా వర్షపాతాన్ని ప్రభావితం చేస్తాయి. ఎల్నినో ప్రభావాలు -- ఎదురయ్యే సవాళ్లు వర్షాలు తగినంతగా కురవకపోతే వ్యవసాయ రంగం తీవ్రంగా ప్రభావితమవుతుంది. పంటల దిగుబడులు తగ్గడం, సాగునీటి కొరత, భూగర్భ జలమట్టాలు పడిపోవడం, పశువులకు పశుగ్రాసం లభించకపోవడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ ప్రమాదం పెరుగుతుంది. తాగునీటి కొరత, విద్యుత్ వినియోగం పెరగడం, పర్యావరణంపై ఒత్తిడి వంటి సమస్యలు కూడా ప్రజల జీవన విధానాన్ని ప్రభావితం చేయవచ్చు. ఈ పరిస్థితులు రైతులకే పరిమితం కావు. వ్యవసాయంపై ఆధారపడిన కార్మికులు, గ్రామీణ కుటుంబాలు, చిన్న వ్యాపారులు, పేద ప్రజలు కూడా ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం ఉంది. అందుకే ఎల్నినోను కేవలం వాతావరణ సమస్యగా కాకుండా, వ్యవసాయ, ఆర్థిక, సామాజిక సమస్యగా గుర్తించాలి. ఎల్నినోను ఎదుర్కోవడానికి మనం చేయాల్సిన పనులు

1. నీటి సంరక్షణకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి: ప్రతి చుక్క నీటిని విలువైన సంపదగా భావించాలి. ఇంట్లో నీటిని వృథా చేయకుండా వినియోగించాలి. వర్షపు నీటిని ఒడిసిపట్టే ఇంకుడు గుంతలు, చెరువులు, కుంటలు, ఫామ్ పాండ్లు, చెక్‌డ్యామ్‌లను అభివృద్ధి చేయాలి. పాడైన నీటి కాలువలను మరమ్మతు చేసి, వర్షపు నీరు వృథాగా ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలి.

2. రైతులు శాస్త్రీయ సాగు పద్ధతులను అనుసరించాలి: వాతావరణ సూచనలను పరిశీలించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలి. తక్కువ నీటితో పండే చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును అవసరమైన చోట ప్రోత్సహించాలి. తక్కువ కాలంలో పండే విత్తన రకాలను వ్యవసాయ అధికారుల సలహాతో ఎంచుకోవాలి. బిందు, తుంపర సేద్యం, నేలలో తేమను కాపాడే మల్చింగ్ పద్ధతులను వినియోగించాలి. వర్షాలు ఆలస్యమైతే ఏ ప్రత్యామ్నాయ పంటలు వేయాలనే విషయంపై ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.

3. చెట్లను పెంచాలి -- అడవులను కాపాడాలి: చెట్లు ప్రకృతికి ప్రాణాధారాలు. అవి నేల కోతను తగ్గించడంలో, స్థానిక పర్యావరణాన్ని కాపాడడంలో, కార్బన్‌ను గ్రహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి. అడవుల నరికివేతను అరికట్టి, ఇప్పటికే ఉన్న పచ్చదనాన్ని కాపాడాలి. మొక్కలు నాటడంతోనే బాధ్యత ముగియదు; అవి బతికి పెరిగే వరకు సంరక్షించాలి.

4. అధిక ఉష్ణోగ్రతల నుంచి ప్రజలను రక్షించాలి: వేసవి కాలంలో వాతావరణ శాఖ సూచనలను గమనించాలి. తీవ్రమైన ఎండ వేళల్లో అనవసరంగా బయటకు వెళ్లకూడదు. తగినంత నీరు తాగాలి; వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. గ్రామాల్లో చలివేంద్రాలు, నీడ కల్పించే ప్రదేశాలు, అత్యవసర వైద్య సహాయం అందుబాటులో ఉండేలా చూడాలి. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సహాయం పొందాలి.

5. పశుసంపదను సంరక్షించాలి: పశువులకు నిరంతరం తాగునీరు అందించాలి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు నీడ ఉన్న ప్రదేశాల్లో ఉంచాలి. పశుగ్రాసాన్ని ముందుగానే నిల్వ చేసుకోవాలి. పశు వైద్యుల సూచనల మేరకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టాలి. పశుసంపద రైతుల జీవనాధారం కాబట్టి దానిని కాపాడుకోవడం కూడా ముఖ్యమే.

6. ప్రభుత్వాలు ముందస్తు కార్యాచరణ చేపట్టాలి: గ్రామాలు, మండలాలు, జిల్లాల స్థాయిలో నీటి లభ్యతను అంచనా వేయాలి. తాగునీటి సరఫరాకు ప్రాధాన్యం ఇవ్వాలి. కరువు ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలి. రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ సలహాలు, పంటల బీమా పథకాలపై అవగాహన, అవసరమైన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలి. వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, స్థానిక సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయాలి.

7. ప్రతి గ్రామంలో ప్రజా భాగస్వామ్యం పెరగాలి: గ్రామపంచాయతీలు, రైతు సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు కలిసి నీటి సంరక్షణ కార్యక్రమాలు నిర్వహించాలి. చెరువులు, కాలువలు, బావులను శుభ్రపరచాలి. పాఠశాలల్లో పర్యావరణ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. నీటి వృథా, చెట్ల నరికివేత, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రజలందరూ బాధ్యతగా వ్యవహరించాలి.

8. వదంతులను నమ్మకుండా అధికారిక సూచనలను పాటించాలి: ఎల్ నినో గురించి సామాజిక మాధ్యమాల్లో వచ్చే ప్రతి సమాచారాన్ని నిజమని నమ్మకూడదు. భారత వాతావరణ శాఖ (ఐఏండి), వ్యవసాయ శాఖ, స్థానిక అధికారుల సూచనలను అనుసరించాలి. భయాందోళనలకు గురికాకుండా, వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకొని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఎల్నినోను మనం ఆపలేకపోయినా, దాని వల్ల కలిగే నష్టాలను తగ్గించుకోవడానికి తప్పకుండా ప్రయత్నించవచ్చు. నీటిని పొదుపు చేయడం, వర్షపు నీటిని నిల్వ చేయడం, పచ్చదనాన్ని పెంచడం, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం వంటి చర్యలు మన చేతుల్లోనే ఉన్నాయి. ప్రకృతిని కాపాడితేనే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. నీటిని వృథా చేసే ప్రతి చర్య భవిష్యత్తు తరాలపై భారంగా మారుతుంది. అందుకే నేటి నుంచే ప్రతి ఇంటిలో, ప్రతి గ్రామంలో, ప్రతి పాఠశాలలో, ప్రతి పొలంలో నీటి సంరక్షణను ఉద్యమంగా మార్చుకోవాలి. ప్రభుత్వాల ప్రణాళికకు ప్రజల భాగస్వామ్యం తోడైతే, శాస్త్రీయ పరిజ్ఞానానికి సామాజిక బాధ్యత జతైతే, ఎల్నినో వంటి వాతావరణ సవాళ్లను మరింత సమర్థంగా ఎదుర్కోగలం. నీటిని కాపాడుదాం -- నేలను పరిరక్షిద్దాం -- పచ్చదనాన్ని పెంచుదాం -- భావితరాలకు భద్రమైన భవిష్యత్తును అందిద్దాం.

30 తులాల బంగారం చోరీ కేసును ఛేదించిన పోలీసులు.

- అంతర్రాష్ట్ర ముఠా సభ్యురాలి అరెస్ట్.25 తులాల ఆభరణాలు స్వాధీనం.
- ఫేస్‌బుక్ మెసెంజర్‌లో చోరీకి స్కెచ్. స్విఫ్ట్,ఇన్నోవాల్లో పరార్.
- ప్రతిభ కనబరిచిన పోలీసు బృందానికి రివార్డులు ప్రకటించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ): బస్సు ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును నిజాంపేట పోలీసులు రట్టు చేశారని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా బస్సులో చోరీకి గురైన 30 తులాల బంగారు ఆభరణాల కేసును పోలీసులు సవాలుగా తీసుకుని ఛేదించారని, ప్రధాన నిందితురాలిని అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి సుమారు 25 తులాల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారని వెల్లడించారు. నల్గొండకు చెందిన సూరం స్నేహ ఆగస్టు 26న రాఖీ పండుగ సందర్భంగా తన 30 తులాల బంగారు ఆభరణాలను బ్యాగ్‌లో పెట్టుకుని నిజాంపేటలోని తన తల్లిగారి ఇంటికి బయలుదేరారు. నిజాంపేట చేరుకున్న తర్వాత బ్యాగ్‌లోని నగలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితురాలిని గుర్తించారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ మార్గదర్శకంలో, తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్ పర్యవేక్షణలో రామాయంపేట సీఐ బి. సైదా, నిజాంపేట ఎస్ఐ బి. రాజేష్‌లతో కూడిన ప్రత్యేక బృందాలు సమర్థవంతంగా పనిచేసి సరూర్‌నగర్‌కు చెందిన మేకల సంధ్య (30)ను అదుపులోకి తీసుకున్నాయని ఎస్పీ తెలిపారు. విచారణలో నిందితురాలు తన తల్లి సతుపాటి రాధిక, బంధువు అక్షింతల సంధ్య, బండి మోజెస్, బండి దుర్గలతో కలిసి ముఠాగా ఏర్పడి చోరీకి పాల్పడినట్లు వెల్లడైందన్నారు. చోరీ అనంతరం స్విఫ్ట్ కారు (టూ 08 జుఖీ 6174)లో హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి ఇన్నోవా క్రిస్టా (ం+ 07 + 1888)లో పరారైనట్లు తెలిపారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ముఠా సభ్యులు ఫేస్‌బుక్ మెసెంజర్ ద్వారా పరస్పరం



సంభాషించుకునేవారని, హైదరాబాద్, కర్నూలు, విజయవాడ, రాజమండ్రి, నిజామాబాద్, మెదక్ ప్రాంతాల్లోని బస్టాండ్లలోనూ చోరీలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పేర్కొన్నారు. నిందితురాలి నుంచి 4 బంగారు చైన్లు, 4 లాకెట్లు, 1 పుస్తెల త్రాడు, 13 ఉంగరాలు, 1 ప్లాటినం ఉంగరం, నల్లపూసల దండలు, కంకణాలు, గాజులు, కమ్మలు, చంపస్వరాలు, ముక్కెర, సిక పువ్వు తదితర సుమారు 25 తులాల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న ఇతర నిందితులను అరెస్ట్ చేసేందుకు, మిగిలిన సొత్తును స్వాధీనం చేసుకునేందుకు దర్యాప్తుకొనసాగుతోందన్నారు. బస్సులు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లోప్రయాణించేటప్పుడు ప్రజలు తమ విలువైన ఆభరణాలు, నగదు విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, చోరీ జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ కేసును వేగంగా ఛేదించి నిందితురాలిని అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన రామాయంపేట సీఐ సైదా, ఎస్ఐలు రాజేష్, బాలరాజ్, హెడ్ కానిస్టేబుల్ సునీత, కానిస్టేబుళ్లు రాకేశ్, భాస్కర్, నాగభూషణ్, సాజిద్, లక్ష్మణ్, రాజు, కృష్ణ, శ్రీనివాస్ నాయక్ మరియు ఐటీ కోర్ సిబ్బంది విజయ్, వెంకట్, మహేందర్‌తో పాటు ఇతర పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.

కరీంనగర్‌లో మెదక్ జిల్లా పోలీస్ జట్టు విజయం

- ఇంటర్ జోనల్ టీ20 టోర్నీలో సత్తా.జట్టును అభినందించిన ఎస్పీ.డి.వి.శ్రీనివాస రావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) : కరీంనగర్‌లో నిర్వహించిన ఇంటర్ జోనల్ టీ20 క్రికెట్ టోర్నమెంట్‌లో మెదక్ జిల్లా పోలీస్ జట్టు విజేతగా నిలిచింది. టోర్నీలో అద్భుత ఆటతీరుతో ప్రత్యర్థి జట్లను ఓడించి సత్తా చాటింది. జట్టు విజయాల్లో సాయి కుమార్ కీలక పాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌ల్లో వరుసగా 126, 84, 86 పరుగులు సాధించి అసాధారణ బ్యాటింగ్ ప్రతిభ కనబరిచాడు. ప్రత్యర్థి బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ భారీ స్కోర్లు సాధించి జట్టును విజయతీరాలకు చేర్చడంలో కీలకంగా నిలిచాడు.సాయి కుమార్ వ్యక్తిగత ప్రతిభతో పాటు జట్టు సభ్యుల సమష్టి కృషి, పట్టుదల, క్రీడాస్ఫూర్తి ఈ విజయానికి దోహదపడ్డాయి. విధి నిర్వహణలోనే కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ చాటుతూ మెదక్ జిల్లా పోలీస్ శాఖకు జట్టు మంచి గుర్తింపు తీసుకొచ్చింది.ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు జట్టు సభ్యులను అభినందించారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన ఆటగాళ్లను ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.





గురువుల ఆశీస్సులతో సన్మార్గంలో నడవాలి

మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్. పద్మా దేవేందర్‌రెడ్డి.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) : గురువుల ఆశీస్సులతో జీవితంలో సన్మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మిక విలువలను ఆచరించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బట్టి జగపతి నివాసంలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ప్రతి ఒక్కరిలో దైవత్వాన్ని గుర్తించాలి.

శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి : భగవంతుడు నిర్దిష్టమైన పేరు, రూపానికి పరిమితం కాదని, ప్రతి ఒక్కరిలోనూ దైవత్వాన్ని గుర్తించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మనకు సహాయపడే వ్యక్తులను గౌరవించాలని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కర్తవ్యాన్ని విస్మరించకూడదని, చేయాల్సిన పనిని నిష్ఠతో నిర్వహించాలని హితవు పలికారు.కోట్ల రూపాయలు వెచ్చించి అన్నదానం చేసినా, ముందుగా కన్నవారైన తల్లిదండ్రులకు అన్నం పెట్టి, వారి బాగోగులు చూసుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రేమతో చూడాలని, సేవాభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. బట్టి జగపతి నిష్ఠతో, పవిత్రమైన జీవన విధానాన్ని అలవర్చుకుని పాదుకా పూజ నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, ఆయన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పాదుకా పూజ గురువుల పట్ల భక్తి, గౌరవాలకు ప్రతీకగా నిలుస్తుందనిపేర్కొన్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు ఆధ్యాత్మిక విలువలను చాటిచెబుతాయని అన్నారు. గురువుల బోధనలను ఆచరిస్తూ ప్రేమ,సేవాభావంతో సమాజానికి మేలు చేయాలని సూచించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలనిఆకాంక్షించారు.స్వామివారు మెదక్ పట్టణానికి విచ్చేసి తమ కుటుంబంతోపాటు పట్టణ ప్రజలను ఆశీర్వదించడం ఆనందంగా ఉందని బట్టి జగపతితెలిపారు.కార్యక్రమానికి విచ్చేసిన పద్మా దేవేందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి,కంఠరెడ్డి. తిరుపతి రెడ్డికి,మెదక్ బ్రాహ్మణ మండలి సభ్యులు, వివిధ గ్రామాల పెద్దలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి.





ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ): మెదక్ పట్టణంలోని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బట్టి జగపతి నివాసంలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని పాదుకా పూజ కార్యక్రమంలో భాగస్వాములై ూారు భక్తులకు ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. ప్రతి ఒక్కరిలోనూ దైవత్వాన్ని గుర్తించాలని, తల్లిదండ్రులకు సేవ చేయడంతోపాటు ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని సూచించారు. ప్రేమ, సేవాభావం, కర్తవ్యనిష్ఠతో జీవితాన్ని సాగించాలని బోధించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే యం.పద్మా దేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్‌రెడ్డి, మెదక్ బ్రాహ్మణ మండలి సభ్యులు, వివిధ గ్రామాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి మండలం లో కనిపించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

- ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తులపై నిర్లక్ష్యమా
- సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడి తీరుపై విద్యార్థుల ఆందోళన.. స్పందించని ఫోన్లపై అనుమానాలు



సింగరేణి మండలం, అక్టోబర్, 29, (జన సంఘర్షణ ప్రతినిధి) : సింగరేణి మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత పార్టీ క్యాడర్ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఎలాంటి మార్గాలు లేక సతమతం అవుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇది ఎంత మటుకు సమంజసం? ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన డిగ్రీ పట్టభద్ర విద్యార్థులకు సహకారం అందించడంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడి కార్యాలయం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ తమ సమస్యల పరిష్కారానికి సరైన స్పందన లభించడం లేదని పలువురు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే ప్రక్రియలో ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత నాయకులు, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. అయితే, విద్యార్థులు పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా, ఫోన్లు చేస్తున్నా స్పందన లేదనే ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

బాధ్యత ఎక్కడ సమాధానం చెప్పేదెవరు : అర్హులైన పట్టభద్రుల దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం జరిగిందా? దరఖాస్తుల పరిశీలన, నమోదు ప్రక్రియలో ఏవైనా సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఉన్నాయా? విద్యార్థులకు సహకరించాల్సిన బాధ్యత కలిగిన నాయకత్వం అందుబాటులో లేకపోవడానికి కారణాలేమిటి? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ పరిణామాలపై కొందరు విద్యార్థులు, స్థానిక ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీకి చెందిన మండల స్థాయి నాయకులే ప్రజలకు, విద్యార్థులకు అందుబాటులో లేకపోతే పార్టీ ప్రతిష్ఠ దెబ్బతినే ప్రమాదం ఉందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. అధ్యక్షుడి వ్యవహారశైలిపై కొందరిలో అనుమానాలు వ్యక్తమవుతున్నయ్

విద్యార్థులకు న్యాయం జరగాలి : అర్హులైన పట్టభద్రుల దరఖాస్తుల స్థితిగతులను పరిశీలించి, ఓటరు నమోదు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. మండల కాంగ్రెస్ నాయకత్వం కూడా ఈ వ్యవహారంపై స్పష్టతనిచ్చి, విద్యార్థులకు అందుబాటులో ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అమూల్యం. అర్హులైన ఒక్క విద్యార్థి కూడా అనవసర నిర్లక్ష్యం కారణంగా తన హక్కును కోల్పోకూడదు. ఈ వ్యవహారంపై సంబంధిత నాయకులు, అధికారులు స్పందించి వాస్తవాలను వెల్లడిస్తారా? విద్యార్థుల ఆందోళనకు తెరపడుతుందా? అన్నది వేచి చూడాలి.

పోలీస్ ఫ్లాగ్ డేలో భాగంగా మెదక్‌లో క్యాండిల్ ర్యాలీ.



జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) మెదక్: పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా మెదక్ పట్టణంలో పోలీస్ అమరవీరుల స్మారకార్థం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పోస్ట్ ఆఫీస్, అంబేద్కర్ చౌరస్తా, రామాలయం మీదుగా రాందాస్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా దేశం కోసం, ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి సేవలు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, విధి నిర్వహణలో అమరులైన వారి త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువకూడదని అన్నారు.శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు మహిళలు, పిల్లల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. పోలీస్ శాఖకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, పోలీస్--ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అంకితభావంతో సేవలందించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగనాథ్, సీఐలు మహేష్, జార్జ్, కృష్ణమూర్తి,ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్ లో విద్యార్థులతో ఎంపీ రఘునందన్ రావు ముఖాముఖి.

- సర్‌పై విపక్షాల ఆందోళనలు అనవసరం.
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) : దేశంలో కొనసాగుతున్న సర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమంపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. నర్సాపూర్‌లో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ మరోసారి అధికారంలోకి రాకూడదనే ఉద్దేశంతోనే ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయని ఆరోపించారు. సర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, ఈ ప్రక్రియ వల్ల ఏ పౌరుడి ఓటు కూడా తొలగిపోదని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాధా మల్లేష్ గౌడ్, ఎస్ ఐ ఆర్ మెదక్ జిల్లా కన్వీనర్ రాగి రాములు ఎస్ ఐ ఆర్ నర్సాపూర్ అసెంబ్లీ. కన్వీనర్ సంఘసాని సురేష్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుక్ చేసి యాదవ్ యువ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పెద్ద రమేష్ గౌడ, కవితా రెడ్డి ఎస్టి మోర్చా అధ్యక్షులు రాముల నాయక్ అంజా గౌడ్ నర్సాపూర్ మండల అధ్యక్షులు నగేష్ శివంపేట్ మండల అధ్యక్షుడు పెద్దపల్లి రవి వెల్దుర్తి అధ్యక్షులు దాస్ కార్యవర్గ సభ్యులు వెంకటేశం యశ్వంతరావుపేట సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

బాలల పట్ల సున్నితంగా వ్యవహరించాలి.



అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) : సంరక్షణ, రక్షణ అవసరమైన బాలల పట్ల పోలీసులు సున్నితంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ సూచించారు. బాలల మానసిక స్థితిగతులను అర్థం చేసుకుని, వారికి భరోసా కల్పిస్తూ న్యాయం అందించాలని పేర్కొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్లాన్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లో జిల్లా షీ టీమ్స్, భరోసా కేంద్రం, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకుప్రాధాన్యమివ్వాలని జువెనైల్ జస్టిస్ చట్టం, పోక్సో చట్టాల నిబంధనలను పక్కాగా అమలు చేయాలని సూచించారు. బాధిత బాలల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, వారికి అవసరమైన రక్షణ, సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. బాలల మానసిక పరిస్థితులను అర్థం చేసుకోవడం, వారితో సానుభూతితోవ్యవహరించడం,చట్టపరమైన విధివిధానాలను పాటించడం, బాలల రక్షణలో సంబంధిత విభాగాల మధ్య సమన్వయం వంటి అంశాలపై వర్క్‌షాప్‌లో అవగాహన కల్పించారు. బాలలపై జరిగే నేరాల నివారణకు, బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అదనపు ఎస్పీ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి, ఏ హెచ్ టి యు ఇన్స్పెక్టర్ రాజా శేఖర్ రెడ్డి, భరోసా,షీ టీం,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రోల్ ప్లే పోటీలు.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) : జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి రోల్ ప్లే పోటీ లు నిర్వహించారు. చైల్డ్ రైట్స్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ లో భాగంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ఈ పోటీ నిర్వహించారు జిల్లాలోని వివిధ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విద్యార్థులు విలువలు, ఆరోగ్యం సమానత ,భద్రత వంటి అంశాలపై రోల్ ప్లే చేసి అందరినీ ఆకట్టుకున్నారు ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజ్ పల్లి విద్యార్థులు ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక య్యారు. రెండవ స్థానం హవేలీ ఘనపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పొందగా మూడవ స్థానం కేజీబీవీ కొల్చారం విద్యార్థులు సాధించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు జిల్లా విద్యాశాఖాధికారి రాజు మెమెంటోలు ప్రశంస పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్నిట్లో ముందు ఉండాలని, రాష్ట్రస్థాయి రోల్ ప్లే పోటీల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి న్యాయ నిర్ణేతలు రామేశ్వర ప్రసాద్ ,అంజాగౌడ్ ,స్టెలా ,వంశీకృష్ణ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సన్నాహక సమావేశం



యాదాద్రి భువనగిరి జిల్లా/అక్టోబర్29(జన సంఘర్షణ): యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్య గౌడ్, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంచర్ల రామకృష్ణ రెడ్డి, బండ నరేందర్ రెడ్డి, కల్లూరి రాంచంద్ర రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు చిరస్మరణీయం.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) : ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఇంటికి చేరాలి: అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గురువారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి రాందాస్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణరక్షణ,శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. వారి సేవలు, ధైర్యసాహసాలు ఎప్పటికీస్ఫూర్తిదాయకమన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రజలకుతెలియజేయడంతోపాటు పోలీసుల విధులు, వారు ఎదుర్కొనే సవాళ్లపై అవగాహన కల్పించడమే సంస్మరణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అదనపు ఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతోపాటు స్ట్రాప్‌ను బిగించుకోవాలని, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. తమ భద్రతతోపాటు ఇంటి వద్ద తమ రాక కోసం ఎదురుచూసే కుటుంబ సభ్యుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు.అనంతరం అమరవీరుల గౌరవార్థం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, రంగనాథ్, సీఐలు మహేష్, జార్జ్, కృష్ణమూర్తి, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది,పాల్గొన్నారు.

మెదక్ జిల్లాలో కరువు పరిస్థితులపై క్షేత్రస్థాయి పరిశీలన ఏదీ

బిజెపి కిసాన్ మోర్చా మెదక్ జిల్లా అధికార ప్రతినిధి పోలీస్ దేవేందర్.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) : మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలానికే కరువు హోదాపై అభ్యంతరం.అన్ని మండలాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను అంచనా వేయాలని డిమాండ్.మెదక్ సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ,మెదక్ జిల్లాలో మనోహరాబాద్ మండలానికే కరువు హోదా కల్పించడంపై బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పోలీస్ దేవేందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లాలోని పలు మండలాల్లో పంటలు ఎండిపోయి రైతులు నష్టపోయారని, అన్ని మండలాల్లో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టి వాస్తవ పరిస్థితుల ఆధారంగా కరువు మండలాలను గుర్తించాలని డిమాండ్ చేశారు.బోర్లలో నీరు లేక పంటలు మధ్యలోనే ఎండిపోయాయని, రైతుల పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితి ఉందని తెలిపారు. కరువు మండలాల ఎంపికకు ముందు పంటల పరిస్థితి, భూగర్భ జలాలు, సాగునీటి కొరత, పంట నష్టాలపై అధికారులు సమగ్రంగా పరిశీలించారా అని ప్రశ్నించారు.వ్యవసాయ, రెవెన్యూ అధికారులు అన్ని మండలాల్లో పర్యటించి పంట నష్టాలను అంచనా వేయాలని, అర్హులైన రైతులకు తక్షణ ప్రభుత్వ సహాయం అందించాలని దేవేందర్ కోరారు. కరువు మండలాల ఎంపికలో మెదక్ జిల్లా రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి!

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి

రైతుల ఖాతాల్లోకి రేపు రూ.2,000.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 29 (జన సంఘర్షణ) : దేశానికి వెన్నెముకైన రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా, రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించాలనే సంకల్పంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రారంభించిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిరంతరంగా కొనసాగుతోంది.ఈ పథకంలో భాగంగా 24వ విడత కింద అర్హులైన రైతుల ఖాతాల్లోకి రేపు రూ.2,000 జమ కానున్నాయి. వ్యవసాయ పెట్టుబడి ఖర్చులకు ఈ ఆర్థిక సాయం ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది. రైతులకు అండగా నిలుస్తూ, వారి కష్టాల్లో భాగస్వామిగా ఉంటూ, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం.రైతు సంక్షేమమే దేశ సంక్షేమం! రైతు కళ్లలో ఆనందమే దేశానికి నిజమైన అభివృద్ధి! రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి రైతుల పక్షాన కృతజ్ఞతలు.

ఎల్‌నినో ప్రభావం.. యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

- **వరికి బదులుగా జొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు, శనగ సాగు చేయాలి.**
- **నీటి ఎద్దడిని అధిగమించేందుకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి: మండల వ్యవసాయ అధికారి నిషిత**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/అక్టోబర్ 29, (జన సంఘర్షణ): ఎల్‌నినో ప్రభావంతో రానున్న యాసంగి సీజన్‌లో నీటి లభ్యత తగ్గే అవకాశాలు...!!!! ఉన్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని పోతంగల్ మండల వ్యవసాయ అధికారి నిషిత సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా రైతులు నీటి ఎద్దడిని అధిగమించవచ్చని ఆమె తెలిపారు. పోతంగల్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, నీటి ఎద్దడి, భూగర్భ జలాల మట్టం తగ్గుదలపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని వరి సాగుకు బదులుగా జొన్న, కుసుమ, పొద్దుతిరుగుడు, శనగ తదితర తక్కువ నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.

నీటి ఆదాతో పాటు మెరుగైన ఆదాయంపై దృష్టి: స్థానిక నేలలు, వాతావరణ పరిస్థితులకు అనుకూలమైన ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు, మార్కెట్‌లో లభించే ధరలను బట్టి మెరుగైన ఆదాయం పొందే అవకాశాలను రైతులు పరిశీలించాలని నిషిత కోరారు. ఎల్‌నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరిగి నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున, ముందస్తు ప్రణాళికతో ప్రత్యామ్నాయ పంటల సాగుకు సిద్ధం కావాలని సూచించారు.

సూక్ష్మ సేద్య పద్ధతులతో నీటి పొదుపు.: సాగునీటిని సమర్థవంతంగా వినియోగించుకోవడానికి వరద పద్ధతిలో నీరు పెట్టడాన్ని తగ్గించి, తుంపర సేద్యం, బిందు సేద్యం వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను అందుబాటులో ఉన్న మేరకు వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారి సూచించారు. నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా పంటల సాగులో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించుకోవచ్చని తెలిపారు.

విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలి: ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యుత్ శాఖ ఏఈఈ రాజేష్ మాట్లాడుతూ, వ్యవసాయానికి విద్యుత్ సరఫరాకు సంబంధించిన అంశాలను వివరించారు. రైతులు నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, అందుబాటులో ఉన్న విద్యుత్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో..!!! విద్యుత్ శాఖ ఏఈఈ రాజేష్, వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్, పలువురు రైతులు

రుద్రూర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి.

- **ఐదుగురు పట్టివేత.. రూ.53,500 నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం**
- **కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై చర్యలపై స్థానికుల హర్షం**



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 (జన సంఘర్షణ): రుద్రూర్ మండల పరిధిలో పేకాట స్థావరాలపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. మండలంలోని అంబం (ఆర్) గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో గురువారం రాత్రి పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని, వారి వద్ద నుంచి రూ.53,500 నగదుతో పాటు ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు రుద్రూర్ ఎస్సై ఎల్. రామ్ తెలిపారు.

పేకాటపై పోలీసుల నిఘా.. ప్రజల్లో చర్చ : మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో పేకాట నిర్వహిస్తున్నారంటూ గత కొంతకాలంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో, తాజాగా పోలీసులు చేపట్టిన దాడి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

కొత్త ఎస్సై రాకతో చర్యలు.. ప్రజల హర్షం : రెండు రోజుల క్రితమే రుద్రూర్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎల్. రామ్, బాధ్యతలు స్వీకరించిన కొద్దిరోజుల్లోనే పేకాట స్థావరంపై దాడి నిర్వహించి ఐదుగురిని పట్టుకోవడం స్థానికుల దృష్టిని ఆకర్షించింది. పేకాటపై పోలీసులు చర్యలు తీసుకోవడంపై పలువురు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ ఎస్సైకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సమాచారం.

పేకాట ఆడితే కఠిన చర్యలు : మండలంలో ఎక్కడైనా పేకాట లేదా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎల్. రామ్ హెచ్చరించారు. ప్రజల ప్రశంసలు అందుకుంటున్న పోలీసుల చర్యలు..!! మండలంలో పేకాటకు అడ్డుకట్ట పడుతుందా? అనే చర్చ స్థానికంగా కొనసాగుతోంది.

సుదర్శన్ రెడ్డి కారును అడ్డుకున్న ఎంఐఎం నేతలు

- **అసదుద్దీన్ ఓవైసీపై వ్యాఖ్యలే కారణం**
- **వివరణ ఇచ్చిన అనంతరం వెనుదిరిగిన నాయకులు**

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, అక్టోబర్ 29 (జన సంఘర్షణ): నిజామాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కారును ఎంఐఎం నాయకులు అడ్డుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీపై సుదర్శన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో నాయకులు ఆయన వాహనాన్ని నిలిపివేసి నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం.

వ్యాఖ్యలపై అభ్యంతరం.. వివరణ కోరిన నేతలు : అసదుద్దీన్ ఓవైసీని ఉద్దేశించి సుదర్శన్ రెడ్డి చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంఐఎం నాయకులు ఆయన వాహనాన్ని అడ్డుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వివరణకు సంబంధించిన చర్చ జరిగినట్లు సమాచారం.

వివరణతో వెనుదిరిగిన నాయకులు: ఈ ఘటనపై సుదర్శన్ రెడ్డి స్పందిస్తూ, అసదుద్దీన్ ఓవైసీని ఉద్దేశించి తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఏదైనా మాట్లాడినా సరదాగా మాట్లాడుతామే తప్ప, ఉద్దేశపూర్వకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని వివరణ ఇచ్చినట్లు సమాచారం. సుదర్శన్ రెడ్డి వివరణ అనంతరం..!! ఎంఐఎం నాయకులు శాంతించి అక్కడి నుంచి వెనుదిరిగినట్లు తెలిసింది



సన్నబియ్యం పేరుతో హైదరాబాద్‌లో ఘరానా దందా

- **దొడ్డు బియ్యానికి పాలిష్ చేసి సన్నబియ్యంగా విక్రయాలు**
- **రేషన్ బియ్యాన్ని బ్రాండెడ్ బియ్యం పేరుతో అమ్ముతున్నట్లు ఫిర్యాదులు**
- **రైస్ మిల్లులు, బియ్యం వ్యాపారులపై అధికారుల హెచ్చరికలు.. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**



హైదరాబాద్, అక్టోబర్ 29 (జన సంఘర్షణ): హైదరాబాద్ నగరంలో సన్నబియ్యం, బ్రాండెడ్ బియ్యం పేరుతో అక్రమ వ్యాపారం జరుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ అధికారులు అప్రమత్తమయ్యారు. కర్మన్‌ఘాట్ ప్రాంతంలో ఇరు శాఖల అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, బియ్యం విక్రయాలకు సంబంధించిన వ్యవహారాలపై తనిఖీలు చేపట్టారు.

దొడ్డు బియ్యాన్ని పాలిష్ చేసి సన్నబియ్యంగా విక్రయిస్తున్నారని : రేషన్ బియ్యాన్ని బ్రాండెడ్ బియ్యం పేరుతో మార్కెట్లో అమ్ముతున్నారని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో కొన్ని డిపోలు ట్రేడ్ లైసెన్స్ లేకుండానే నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు సమాచారం.

నాణ్యత, ధర, తూకంపై విచారణ : బియ్యం నాణ్యత, విక్రయ ధరలు, తూకంలో పాటిస్తున్న ప్రమాణాలపై అధికారులు లోతుగా విచారణ చేపడుతున్నారు. వినియోగదారులను తప్పుదోవ పట్టించే విధంగా బియ్యం విక్రయాలు చేపడుతున్నారా? నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం నిర్వహిస్తున్నారా? అనే అంశాలపై పరిశీలన కొనసాగిస్తున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : బియ్యం వ్యాపారులు, రైస్ మిల్లుల యజమానులు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. లైసెన్సులు లేకుండా వ్యాపారం నిర్వహించడం, బియ్యం నాణ్యతకు సంబంధించి వినియోగదారులను తప్పుదోవ పట్టించడం వంటి ఉల్లంఘనలు నిర్ధారణ అయితే సంబంధిత వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన బియ్యం అందేలా సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణను కొనసాగించాల్సిన అవసరం ఉంది. బియ్యం వ్యాపారంలో అక్రమాలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



అమ్మాపూర్‌లో బలి పీఠం వద్ద దిమ్మె ధ్వంసం

- గుర్తుతెలియని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- రేపు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు.. గ్రామస్తులకు పిలుపు.

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ అక్టోబర్ 29,/ (జన సంఘర్షణ): బోధన్ మండలం అమ్మాపూర్ గ్రామంలోని జగజ్జనని మహంకాళి అమ్మవారి ఆలయం సమీపంలో ఉన్న బలి పీఠం వద్ద దిమ్మెను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వారు, ఈ చర్యకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి : అమ్మాపూర్ గ్రామంలోని జగజ్జనని మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద మేకలను బలి ఇచ్చే స్థలానికి సమీపంలో ఉన్న దిమ్మెను కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కూల్చివేసినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని గుర్తించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పిలుపు : ఈ ఘటనకు సంబంధించి రేపు బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు, సంబంధిత వ్యక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఫిర్యాదు కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ఆలయ పరిసరాల్లో జరిగిన ఘటనపై పోలీసులు విచారణ : జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చి బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.ద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కారును ఎంఐఎం నాయకులు అడ్డుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీపై సుదర్శన్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో నాయకులు ఆయన వాహనాన్ని నిలిపివేసి నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం.

వ్యాఖ్యలపై అభ్యంతరం.. వివరణ కోరిన నేతలు : అసదుద్దీన్ ఓవైసీని ఉద్దేశించి సుదర్శన్





రెడ్డి చేసినట్లు ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంఐఎం నాయకులు ఆయన వాహనాన్ని అడ్డుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వివరణకు సంబంధించిన చర్చ జరిగినట్లు సమాచారం.

వివరణతో వెనుదిరిగిన నాయకులు: ఈ ఘటనపై సుదర్శన్ రెడ్డి స్పందిస్తూ, అసదుద్దీన్ ఓవైసీని ఉద్దేశించి తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసినట్లు తెలిసింది. ఏదైనా మాట్లాడినా సరదాగా మాట్లాడుతామే తప్ప, ఉద్దేశపూర్వకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని వివరణ ఇచ్చినట్లు సమాచారం. సుదర్శన్ రెడ్డి వివరణ అనంతరం..!! ఎంఐఎం నాయకులు శాంతించి అక్కడి నుంచి వెనుదిరిగినట్లు తెలిసింది

మాధవ నగర్ ఆర్ఓబీకి నిధులు విడుదల చేయండి.

- రూ.8.68 కోట్ల పరిపాలనా అనుమతుల కోసం ఆర్థిక మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్.
- సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క.. త్వరలో నిధులు విడుదలవుతాయని ఎంపీ ఆశాభావం

హైదరాబాద్, అక్టోబర్ 29 (జన సంఘర్షణ): నిజామాబాద్ నగరంలోని మాధవ నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబీ) నిర్మాణానికి అవసరమైన నిధుల విడుదల దిశగా మరో అడుగు పడింది...!!!!" ఈ నిర్మాణానికి సంబంధించి రూ. 8.68 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను ఎంపీ అర్వింద్ కలిసి ఈ మేరకు వినతిపత్రం...!!! సమర్పించారు. మాధవ నగర్ ఆర్ఓబీ నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదలైతే ప్రాజెక్టు ముందుకు సాగేందుకు మార్గం సుగమం అవుతుందని వివరించారు.

నిధుల విడుదలపై ఎంపీ ఆశాభావం : మాధవ నగర్ ఆర్ఓబీ నిర్మాణానికి సంబంధించి తాను చేసిన విజ్ఞప్తిపై ఆర్థిక మంత్రి సానుకూలంగా స్పందించారని ఎంపీ అర్వింద్ తెలిపారు. త్వరలోనే నిధుల విడుదలకు సంబంధించి సానుకూల పరిణామాలు చోటుచేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

నగర అభివృద్ధికి కీలకమైన ప్రాజెక్టు : మాధవ నగర్ ఆర్ఓబీ నిర్మాణానికి అవసరమైన పరిపాలనా అనుమతులు, నిధుల విడుదల ప్రక్రియ వేగవంతమైతే ప్రాజెక్టు పురోగతికి దోహదపడనుంది. ఈ నేపథ్యంలో ఎంపీ అర్వింద్ ఆర్థిక



మంత్రిని కలిసి నిధుల అంశాన్ని ప్రస్తావించడం ప్రాధాన్యత సంతరించుకుంది. మాధవ నగర్ ఆర్ఓబీ నిర్మాణానికి నిధుల విడుదలపై...!!! త్వరలో స్పష్టత వస్తుందని ఎంపీ అర్వింద్ ఆశాభావం వ్యక్తం చేశారు

పోతంగల్‌లో మిషన్ భగీరథ నీటిపై ప్రజల ఆందోళన

- అపరిశుభ్ర డ్రైనేజీతో పొంచి ఉన్న ఆరోగ్య ముప్పు
- తాగునీటిని కొనుగోలు చేసుకుంటున్న గ్రామస్తులు
- వెంటనే స్పందించకపోతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/ అక్టోబర్ 29/(జన సంఘర్షణ): పోతంగల్ మండల కేంద్రంలో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి సరఫరా ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా మారడం, మురుగునీరు నిలిచిపోవడం, క్రిమికీటకాలు కనిపిస్తుండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు : అందించాల్సిన వ్యవస్థ పరిసరాల్లోనే ఇలాంటి పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాగునీటి నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, కొందరు ప్రజలు తాగునీటిని కొనుగోలు చేసుకుని వినియోగిస్తున్నారని తెలిపారు. తాగునీరు కలుషితమైతే ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, అధికారులు నిర్లక్ష్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మిషన్ భగీరథ ఏఈ వెంటనే స్పందించాలి : పోతంగల్‌లో నెలకొన్న సమస్యపై మిషన్ భగీరథ ఏఈ ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో





పరిశీలించి, నీటి నాణ్యతను పరీక్షించాలని కోరుతున్నారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థను శుభ్రం చేసి, అపరిశుభ్ర పరిస్థితులను తొలగించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

.నిర్లక్ష్యం చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు : ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యను అధికారులు తేలికగా తీసుకోవద్దని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేస్తున్నారు. తాగునీటి విషయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడం అధికారుల బాధ్యత. పోతంగల్‌లో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వెంటనే స్పందించి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు

పేద కుటుంబానికి లయన్స్ క్లబ్ పోతంగల్ అండ

- జీవనోపాధికి తోడుగా కుట్టు మిషన్ పంపిణీ
- పేదలకు అండగా నిలవడమే లక్ష్యం: జోన్ చైర్మన్ సీతాలి రమేష్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 29/(జన సంఘర్షణ): ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి జీవనోపాధికి తోడ్పాటు అందించేందుకు లయన్స్ క్లబ్ పోతంగల్ మరో సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. పోతంగల్‌కు చెందిన జల్లా లక్ష్మయ్య, జల్లా చిన్నమ్మ కుటుంబానికి జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో



కుట్టు మిషన్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సీతాలి రమేష్ మాట్లాడుతూ,. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చేయూతనందించడం, వారు స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహించడం లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కుట్టు మిషన్ అందించడం ద్వారా ఆ కుటుంబానికి ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాలు కేవలం ఆర్థిక సహాయానికే పరిమితం కాకుండా, అవసరమైన వారికి జీవనోపాధి కల్పించే.. దిశగా ఉండాలని ఆయన అన్నారు. సమాజంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను గుర్తించి, వారికి సాధ్యమైనంత సహాయం అందించేందుకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా. కార్యక్రమాలను మరిన్ని చేపట్టి పేద కుటుంబాలకు అండగా నిలుస్తామని సీతాలి రమేష్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు! ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సూధం లక్ష్మణ్, కార్యదర్శి నాగయ్య, జోన్ చైర్మన్ సీతాలి రమేష్, క్లబ్ సభ్యులు గంగాధర్, ఈవో బండారి హనుమాన్లు, సంతోష్ పటేల్, చిత్తరి శ్రీనివాస్, మునిం సాయిలు, ఉపాధ్యాయుడు సత్యనారాయణతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి జీవనోపాధి కల్పించేలా కుట్టు మిషన్ అందించడం..!!!! పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆకాంక్షించారు.

కామారెడ్డి జిల్లాలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం



- జిల్లా కేంద్రంలోనే ప్రజలకు మెరుగైన ఆధార్ సేవలు అందుబాటులోకి
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో అక్టోబర్ 29 (జన సంఘర్షణ): కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ప్రారంభించారు. ఈ కేంద్రం హైదరాబాద్‌లోని ప్రాంతీయ కార్యాలయానికి అనుబంధంగా పనిచేస్తుందని తెలిపారు.

జిల్లా ప్రజలకు ఆధార్ సేవలను : మరింత సులభంగా, అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేంద్రం ద్వారా ఆధార్ నమోదు, ఆధార్ కార్డులోని వివరాల సవరణలతో పాటు ఇతర ఆధార్ సంబంధిత సేవలను ప్రజలు పొందవచ్చని వివరించారు.

జిల్లా కేంద్రంలోనే ఆధార్ సేవలు. : అందుబాటులోకి రావడంతో ప్రజలకు ఆధార్ సంబంధిత పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం తగ్గనుంది. నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

నిశ్చితార్థ వేడుకకు నందిని మల్లు ఆహ్వానం



హైదరాబాద్ అక్టోబర్ 29/(జన సంఘర్షణ చింతకాని : చింతకాని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ (ఆర్‌కే) గారి సోదరి నిశ్చితార్థ వేడుకకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని మల్లు గారిని ఆహ్వానించారు. నవంబర్ 1వ తేదీన జరగనున్న నిశ్చితార్థ వేడుకకు హాజరుకావాలని కోరుతూ ఆమెకు ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా వేడుకకు సంబంధించిన వివరాలను తెలియజేసి, కార్యక్రమానికి విచ్చేయాలని కోరారు.

పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వ భరోసా!

- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ఆర్థిక సాయం
- ఆరు మండలాల్లో 142 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.
- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి.





నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/అక్టోబర్ 29 /(జన సంఘర్షణ): పేద కుటుంబాలకు చెందిన ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం వర్ని మండల కేంద్రంలోని జనరల్ ఫంక్షన్ హాల్‌లో ఆరు మండలాలకు చెందిన 142 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే పేద కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఆడబిడ్డల వివాహాల సమయంలో కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు దోహదపడుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఆరు మండలాల్లో 142 మందికి లబ్ధిదారులకు : ఈ కార్యక్రమంలో మండలాల వారీగా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వర్ని మండలం: 20 మంది. చందూర్ మండలం: 12 మంది. కోటగిరి మండలం: 29 మంది. పోతంగల్ మండలం: 30 మంది. మోశ్రా మండలం: 21 మంది. రుద్రూర్ మండలం: 30 మంది.. మొత్తంగా ఆరు మండలాలకు చెందిన 142 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.....

కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు : ఈ కార్యక్రమంలో వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, కోటగిరి మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గైక్వాడ్ హన్మంతు, ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడబిడ్డల వివాహాలు గౌరవప్రదంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు తోడ్పడుతున్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మార్కాపురంలో 29వ వార్డులో డాక్టర్ కనకదుర్గ విస్తృత ప్రచారం



మార్కాపురం జిల్లా జన సంఘర్షణ అక్టోబర్ 29:- మార్కాపురం 29వ వార్డులో వైఎస్సార్‌సీపీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి డాక్టర్ కనకదుర్గ విస్తృత ప్రచారం. 29వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి దాసరి వెంకటేశ్వర్లుకు మద్దతుగా ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి. తమకు అవకాశం కల్పిస్తే పట్టణంలోని అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తామని డాక్టర్ కనకదుర్గ హామీ. ప్రజలకు మెరుగైన తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని వెల్లడి. పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ప్రచారంలో స్థానికులను కలిసి వారి సమస్యలు తెలుసుకుంటూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థన చేశారు. ఈ కార్యక్రమం లో వైసీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమ్మవారిపల్లెలో అంకమ్మతల్లి ప్రతిష్ఠ మహోత్సవం: వైభవంగా జమ్మిచెట్టు పూజ



పుల్లలచెరువు (జన సంఘర్షణ) అక్టోబర్ 29 మండల కేంద్రంలోని కమ్మవారిపల్లె గ్రామంలో అంకమ్మతల్లి దేవాలయ ప్రతిష్ఠ మహోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. ప్రతిష్ఠా కార్యక్రమాల్లో భాగంగా గురువారం గ్రామంలో జమ్మిచెట్టు పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు.?ఈ సందర్భంగా వేకువజాము నుంచే ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.అమ్మవారి జాతర మహోత్సవాలను పురస్కరించుకుని గ్రామస్థులు, భక్తజనం పెద్ద ఎత్తున తరలివచ్చి జమ్మిచెట్టుకు విశేష పూజలు నిర్వహించి తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు.?ఆధ్యాత్మిక నినాదాలతో కమ్మవారిపల్లె గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. అమ్మవారి దివ్య కృపాకటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండి, ఊరంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని భక్తులు ప్రార్థించారు. శాస్త్రోక్తంగా జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా రానున్న రోజుల్లో కూడా వివిధ సంప్రదాయ పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రజా సమస్యలపై పోరాడతా.

సిపిఐ జడ్పీటీసీ అభ్యర్థి జీవి గురునాధం ఎన్నికల ప్రచారం.



పుల్లలచెరువు. (జన సంఘర్షణ)అక్టోబర్ 29 సిపిఐ తరపున జడ్పీటీసీ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న జీవి గురునాధం గురువారం పుల్లలచెరువు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్లో ప్రజలతో మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ద్వారా తీగలేరు-5 కాలువను పుల్లలచెరువులోని చిన్న కండలేరుకు తీసుకువస్తానన్నారు. అదేవిధంగా అనేక సమస్యలను వెలుగులోనికి తీసుకువచ్చి జిల్లా ప్రజా పరిషత్తు సభ్యునిగా తనకు అవకాశం కల్పిస్తే అన్ని విధాలుగా ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. ప్రజలంతా ఆదరించి కంకి- కొడవలి గుర్తుపై నవంబర్ 5న జరిగే జడ్పీటీసి ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రార్థించారు. ఇది కేవలం ఎన్నికల హామీ కాదని, ప్రజల పక్షాన నిలబడి, పేద, బడుగు వర్గాల కోసం పనిచేయనున్నట్లు తెలిపారు. ప్రచారంలో నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బాణాల. రామయ్య, గుంటూరు శ్రీను, కనక ఆచారి, వై. పాలెం కార్యదర్శి మన్నెం.సాంబశివరావు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దాసరి.మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు

తండ్రి విజయం కోసం తనయుడి ప్రచారం!

దోర్నాల జన సంఘర్షణ అక్టోబర్ 29 :- మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. తెలుగుదేశం పార్టీ జడ్పీటీసీ చైర్మన్ అభ్యర్థి కందుల రామిరెడ్డి విజయమే లక్ష్యంగా ఆయన తనయుడు కందుల రోహిత్ ప్రచార బరిలోకి దిగారు. ఎంపీటీసీ-1 అభ్యర్థిని గుంటూరు అనూషతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. పెద్ద దోర్నాలలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ షేక్ మాబు, మాజీ సర్పంచ్ పెచ్చ హరిగోపాల్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అమ్మవారి శాల వీధి నుంచి మెట్ట బజార్ వరకు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. కూటమి అభ్యర్థుల తరపున కరపత్రాలు పంపిణీ చేస్తూ ఎన్నికల్లో తమకు మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.జడ్పీటీసీ అభ్యర్థి కందుల రామిరెడ్డిని గెలిపించేందుకు సైకిల్ గుర్తుపై, ఎంపీటీసీ-1 అభ్యర్థిని గుంటూరు అనూషకు గాజు గ్లాసు గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి విజయాన్ని అందించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

మంజీరలో ఇసుక రవాణా నిలిపివేయాలి

భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి.. భవిష్యత్తులో తాగునీటి ఎద్దడి తప్పదు



నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో/, అక్టోబర్ 29 (జన సంఘర్షణ): ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో నీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని, ఈ నేపథ్యంలో మంజీర నదిలో ఇసుక రవాణాను నిలిపివేయాలని కోరుతూ రైతులు మండల వ్యవసాయ అధికారి నిషితకు వినతిపత్రం అందజేశారు. గురువారం నిర్వహించిన వ్యవసాయ అవగాహన సదస్సు సందర్భంగా రైతులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురవడంతో మంజీర పరివాహక ప్రాంతంలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గుతున్నాయని రైతులు పేర్కొన్నారు..!!!!. ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో సుమారు 30 అడుగుల లోతులోనే నీరు లభిస్తున్న పరిస్థితి ఉందని, ఇలాంటి సమయంలో పెద్ద ఎత్తున ఇసుకను తరలిస్తే భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

రోజుకు 30 నుంచి 60 ఇసుక లారీలు వెళ్తున్నాయా : పర్మిషన్ల పేరుతో రోజుకు సుమారు 30 నుంచి 60 ఇసుక లారీలు వెళ్తున్నాయని రైతులు ఆరోపించారు . ఇసుక రవాణా ఇలాగే కొనసాగితే బోర్లు ఎండిపోయి వ్యవసాయానికి సాగునీరు, ప్రజలకు తాగునీరు అందక ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. అంతేకాకుండా మూగజీవాలకు సైతం నీరు అందని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో నీటి సమస్య తీవ్రరూపం దాల్చకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని , మంజీర నదిలో ఇసుక రవాణాపై తక్షణమే నియంత్రణ విధించాలని బాన్సువాడ ఎమ్మెల్యేకు రైతులు విజ్ఞప్తి చేశారు.

ఇసుక రవాణా రసీదుపై వివరాలు : తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ం+వీణజ) పేరుతో ఉన్న ఇసుక ఆర్డర్ రసీదులోని వివరాల ప్రకారం, 4,400 మెట్రిక్ టన్నుల ఇసుకకు సంబంధించిన ఆర్డర్ నమోదైంది. ఒక్కో మెట్రిక్ టన్ను ధర రూ.375గా పేర్కొనగా, ఇసుక ధర రూ.16.50 లక్షలుగా ఉంది. జ+వా, నా+నా కలిపి రూ.82,500తో మొత్తం చెల్లింపు రూ.17.32 లక్షలుగా నమోదైంది. రసీదులో పోతంగల్ మండలంలోని కోడిచెర్ల స్టాక్‌యార్డు చిరునామా కూడా ఉంది ఈ వివరాల నేపథ్యంలో మంజీర ప్రాంతంలో ఇసుక రవాణా, అనుమతులు, భూగర్భ జలాలపై దాని ప్రభావాన్ని సంబంధిత అధికారులు పరిశీలించాలని రైతులు కోరుతున్నారు. ప్రజలకు, రైతులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి మంజీరలో ఇసుక రవాణాపై తగిన చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు... ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గంట్ల విట్టల్. మాజీ ఈ స్కూల్ చైర్మన్ కాషా గౌడ్, మాజీ సొసైటీ చైర్మన్ శాంతిశ్వర్ పటేల్, ఓమన్న పటేల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



రేషన్ బియ్యం అక్రమ దందాపై అధికారుల దాడులు

కర్మన్‌ఘాట్‌లో పలు రైస్ డిపోల్లో తనిఖీలు.. బియ్యం నమూనాల సేకరణ, తూకాల పరిశీలన



హైదరాబాద్, అక్టోబర్ 29 (జన సంఘర్షణ): పేదలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం అక్రమంగా మళ్లించి, పాలిష్ ..!!!లిచేసి సన్న బియ్యంగా విక్రయిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్ పరిసర ప్రాంతాల్లో గురువారం పౌరసరఫరాల శాఖ, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా పలు రైస్ డిపోల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బియ్యం నిల్వలు, విక్రయాల విధానం, సంబంధిత రికార్డులను పరిశీలించారు.

రేషన్ బియ్యాన్ని సన్న బియ్యంగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు : ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి, పాలిష్ చేసిన అనంతరం సన్న బియ్యంగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు అధికారుల దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో డిపోల్లో నిల్వ ఉన్న బియ్యాన్ని పరిశీలించి, నాణ్యత నిర్ధారణ కోసం పలు చోట్ల నమూనాలను సేకరించారు. వాటిని పరీక్షించిన అనంతరం తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

బియ్యం బస్తాల తూకాలపై ఆరా : బియ్యం బస్తాలపై ముద్రించిన బరువుకు, వాస్తవంగా ఉన్న బరువుకు మధ్య వ్యత్యాసాలు ఉన్నాయనే ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు తూకాలను కూడా పరిశీలిస్తున్నారు. బియ్యం నిల్వలకు సంబంధించిన రికార్డులు, విక్రయాల వివరాలను తనిఖీ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారా లేదా అన్నది విచారణ అనంతరం తేలనుంది.

షట్టర్లు మూసివేసిన కొన్ని డిపోలు : అధికారులు తనిఖీలకు వచ్చిన సమయంలో కొన్ని డిపోల నిర్వాహకులు షట్టర్లు మూసివేసి వెళ్లిపోయినట్లు సమాచారం. అలాగే కొన్ని దుకాణాలు అవసరమైన ట్రేడ్ లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్నాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ అంశాలపై అధికారులు సంబంధిత రికార్డులను పరిశీలించి, ఉల్లంఘనలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

విచారణ అనంతరం తదుపరి చర్యలు : రేషన్ బియ్యం అక్రమ మళ్లింపు, తూకాల్లో వ్యత్యాసాలు, అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై అధికారుల పరిశీలన కొనసాగుతోంది. సేకరించిన బియ్యం నమూనాల పరీక్షలు, ఇతర ఆధారాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. --- జన సంఘర్షణ, హైదరాబాద్

రూ.22 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ గ్రామ పాలన అధికారి.

వ్యవసాయ భూమి వారసత్వ రికార్డుల సవరణకు లంచం డిమాండ్.. ట్రాప్ ఆపరేషన్‌లో పట్టుకున్న ఏసీబీ అధికారులు



మంచిర్యాల, అక్టోబర్ 29 (జన సంఘర్షణ): వ్యవసాయ భూమికి సంబంధించిన వారసత్వ రికార్డుల సవరణ కోసం లంచం డిమాండ్ చేసి, రూ.22 వేల నగదు స్వీకరిస్తున్న గ్రామ పాలన అధికారిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లాలోని మోసం గ్రామానికి చెందిన గ్రామ పాలన అధికారి డి. శ్రీనివాస్‌ను గురువారం ఆదిలాబాద్ రేంజ్ ఏసీబీ అధికారులు నిర్వహించిన ట్రాప్ ఆపరేషన్‌లో పట్టుకున్నట్లు సమాచారం.

వారసత్వ రికార్డుల సవరణ కోసం లంచం : ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఫిర్యాదుదారుడి తండ్రి పేరును రెవెన్యూ రికార్డుల్లో సరిచేసేందుకు ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి, అధికారికంగా సహకరించడానికి గ్రామ పాలన అధికారి రూ.22,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ రికార్డుల సవరణ ద్వారా ఫిర్యాదుదారుడు, అతని సోదరుడు వ్యవసాయ భూమిపై వారసత్వ హక్కులు పొందేందుకు అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

కార్యాలయంలోనే పట్టుకున్న ఏసీబీ : ముందస్తు సమాచారంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు నిర్వహించిన ట్రాప్ సమయంలో, నిందితుడు తన కార్యాలయంలో ఫిర్యాదుదారుడి నుంచి లంచం సొమ్ము స్వీకరిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. అతని వద్ద నుంచి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.

న్యాయస్థానానికి తరలింపు : నిందితుడిని అరెస్టు చేసి కరీంనగర్‌లోని ఎస్‌పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని పేర్కొన్నారు. ఫిర్యాదుదారుడి భద్రత దృష్ట్యా అతని పేరు, ఇతర వివరాలను గోప్యంగా ఉంచినట్లు స్పష్టం చేశారు.

లంచం డిమాండ్ చేస్తే ఫిర్యాదు చేయండి : !ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ..!!!! నంబర్ 1064కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి నియోజకవర్గం సిఎస్పురం జడ్పిటిసి ప్రచార కార్యక్రమం

కనిగిరి జన సంఘర్షణ 2026 అక్టోబర్ 29 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఇన్ చార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కనిగిరి నియోజకవర్గంలో పామూరు మండల మరియు సి ఎస్ పురం మండల జడ్పిటిసి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. అడుగడుగున వైఎస్ఆర్సిపి అభ్యర్థులు పామూరు మండల జడ్పిటిసి అభ్యర్థిని అంబటి వెంకట సుబ్బమ్మ ని మరియు సిఎస్ పురం మండల జడ్పిటిసి అభ్యర్థి దుగ్గిరెడ్డి ప్రతాప రెడ్డి కి ఓటర్లు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో పామూరు మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి , గాట్ల విజయ భాస్కర్ రెడ్డి ,అంబటి కొండా రెడ్డి ,షేక్ చాంద్ భాష రాఘవేంద్ర , మాల్యాద్రి, తుపాకుల ఆంజనేయ రెడ్డి కర్ణం వెంకట్రావు , సి ఎస్ పురం ఎంపీపీ అభ్యర్థి మితకాల వరుణ్ కుమార్ నారాయణ స్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ దిగ్గిరెడ్డి జయరెడ్డి ,ముత్యాల నారాయణ రెడ్డి ,మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధప్రాతిపదికన

సహాయక, పునరుద్ధరణ చర్యలు

- విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు 2 వేల మందికి పైగా సిబ్బంది రంగంలోకివ
- నేలకొరిగిన 8 వేలకుపైగా విద్యుత్ స్తంభాలు..
పునరుద్ధరణకు 10 వేల కొత్త స్తంభాలు సిద్ధం
- రహదారులపై కూలిన చెట్ల తొలగింపు..
ఇప్పటికే 70 శాతానికి పైగా రాకపోకల పునరుద్ధరణ
- 13 వేల మందికి పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం.. బాధితులకు అన్ని సౌకర్యాలు
- సుమారు 5 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం
- అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దు
- జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్



(జన సంఘర్షణ -అమలాపురం) తీవ్ర తుఫాను ప్రభావంతో జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు, పెనుగాలుల కారణంగా దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థ, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్లో పాత్రికేయ మిత్రులతో ఆర్నాబ్ తుఫాన్ తీవ్రత ప్రభావం వలన జరిగిన నష్టం వంటి అంశాలు, ప్రజలకు సాధ్యమైనంత త్వరగా సాధారణ పరిస్థితులను పునరుద్ధరించడమే లక్ష్యంగా అధికార యంత్రాంగం నిరంతరం పనిచేస్తోందన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయడంతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు.

గంటకు 120 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు : తుఫాను ఓడలరేవు, రాజోలు పరిసర తీర ప్రాంతాల్లో తీరం దాటిందని, మంగళవారం రాత్రి 10.30 గంటల నుంచి బుధవారం తెల్లవారుజామున 3.30 గంటల వరకు గంటకు 110 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచాయని కలెక్టర్ వివరించారు. పెనుగాలుల తీవ్రతకు జిల్లాలో పలుచోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో రవాణా, విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. తుఫాను తీవ్రత కారణంగా ఫిలిప్పీన్స్‌కు చెందిన సుమారు 180 మీటర్ల పొడవైన సరుకు రవాణా నౌక ఓడలరేవు తీరానికి కొట్టుకువచ్చిందని తెలిపారు. ఈ ఘటనపై మెరైన్ పోలీసులను అప్రమత్తం చేసి, నౌక భద్రతతో పాటు తీర ప్రాంతంలో పటిష్ట పర్యవేక్షణ చర్యలు చేపట్టినట్లు వివరించారు.

విద్యుత్ పునరుద్ధరణకు ప్రత్యేక కార్యాచరణ : తుఫాను ప్రభావంతో జిల్లాలో సుమారు 8 వేలకుపైగా విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 59 విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని కలెక్టర్ తెలిపారు. విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ 2 వేల మందికి పైగా విద్యుత్ సిబ్బందిని రంగంలోకి దించినట్లు వెల్లడించారు. దెబ్బతిన్న విద్యుత్ స్తంభాల స్థానంలో ఏర్పాటు చేసేందుకు 10 వేల కొత్త స్తంభాలను అందుబాటులో ఉంచామన్నారు. అమలాపురం, రామచంద్రపురం, రావులపాలెం, ముమ్మిడివరం తదితర పట్టణ ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 గంటల కల్లా విద్యుత్ సరఫరా పునరుద్ధరించేలా చర్యలు చేపట్టామని, మిగిలిన గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి కల్లా సరఫరాను పునరుద్ధరించేందుకు లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో సిబ్బంది భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు.

రహదారులపై రాకపోకల పునరుద్ధరణకు చర్యలు : జిల్లావ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర రహదారులపై భారీ వృక్షాలు నేలకూలడంతో 93 ప్రధాన ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల సమన్వయంతో రహదారులపై పడిన చెట్లను తొలగించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు వివరించారు. ఇప్పటికే 70 శాతానికి పైగా రహదారులను క్లియర్ చేసి వాహనాల రాకపోకలను పునరుద్ధరించామని, మిగిలిన ప్రాంతాల్లో కూడా పనులను వేగవంతం చేసి మధ్యాహ్నానికి అన్ని ప్రధాన రహదారులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

13 వేల మందికి పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం : తుఫాను ప్రభావం అధికంగా ఉండే తీరప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల నుంచి సుమారు 13 వేల మంది ప్రజలను ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులకు ఆహారం, సురక్షిత తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు తదితర మౌలిక వసతులు కల్పించినట్లు వివరించారు. తుఫాను ప్రభావం పూర్తిగా తగ్గి పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్న తర్వాతే బాధితులను సురక్షితంగా వారి నివాసాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు : విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పటికీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో డీజిల్ జనరేటర్ల ద్వారా తాగునీటి సరఫరాను కొనసాగించడంతో పాటు నీటి శుద్ధికి క్లోరినేషన్ చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు.

5 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం : తుఫాను ప్రభావంతో జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు గణనీయమైన నష్టం వాటిల్లిందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా అరటి, కొబ్బరి, కోకో తదితర ఉద్యాన పంటలు సుమారు 5 వేల హెక్టార్ల విస్తీర్ణంలో తీవ్రంగా దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు వివరించారు. భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా పలు ప్రాంతాల్లో వరి పంటలు నీటమునిగాయని, పంట నష్టాన్ని కచ్చితంగా గుర్తించేందుకు వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ చేపడుతున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయి వివరాలు అందిన తర్వాత వాస్తవ నష్టాన్ని అంచనా వేస్తామని పేర్కొన్నారు.

ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యం : తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సహాయక, పునరుద్ధరణ చర్యలను వేగవంతం చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ తెలిపారు. విద్యుత్ తీగలు తెగిపడిన ప్రాంతాలు, చెట్లు నేలకూలిన ప్రదేశాలు, నీరు నిలిచిన రహదారుల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో పనిచేస్తోందని, సాధ్యమైనంత త్వరగా సాధారణ పరిస్థితులను పునరుద్ధరించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేస్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమయంలో ప్రజలందరూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

గణపవరంలో వైఎస్సార్‌సీపీ ఎంపిటిసి అభ్యర్థి ఎన్నికల ప్రచారం



త్రిపురాంతకం జన సంఘర్షణ అక్టోబర్ 29 :- త్రిపురాంతకం మండలం గణపవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టి అభ్యర్థి శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు, త్రిపురాంతకం మండలం గణపవరం గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపిటిసి అభ్యర్థి భవనం కుమారి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

కురిచేడు మండలం టీడీపీ కంచుకోట అని మరోసారి నిరూపించండి.



దర్శి జన సంఘర్షణ 2026 అక్టోబర్ 29 దర్శి నియోజకవర్గం లోని జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీ అందించండి. కురుచేడు జడ్పీటీసీ టిడిపి అభ్యర్థి ఎన్నికల ప్రచారం లో గొట్టిపాటి లక్ష్మీ. 'చెప్పాం.. చేస్తున్నాం' ప్రచారంలో భాగంగా కురిచేడు మండలం జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి బిరిగొర్ల చిన్న ఆవులమ్మ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని గురువారం సాయంత్రం కురిచేడు టౌన్ లో ప్రచారం నిర్వహించిన దర్శి టిడిపి ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ , టిడిపి యువ నాయకులు కడియాల లలిత్ సాగర్ . వారితో పాటు స్థానిక నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సర్కిల్ నుండి వై.యస్.ఆర్.విగ్రహం వరకు భారీ ర్యాలీ



గిద్దలూరు జన సంఘర్షణ అక్టోబర్ 29:- గిద్దలూరు పట్టణం గిద్దలూరు మున్సిపాలిటి ఎన్నికల ప్రచారంలో భాగంగా గిద్దలూరు పట్టణంలోని గాంధీ బొమ్మ సర్కిల్ నుండి వై.యస్.ఆర్.విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో ప్రకా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , ఒంగోలు పార్లమెంటు పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి ,గిద్దలూరు నియోజకవర్గ ఇంచార్జ్ కె.పి.నాగార్జున రెడ్డి , రాష్ట్ర ఎస్ఈసి పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ,ఒంగోలు అసెంబ్లీ పరిశీలకులు యేలం వేంకటేశ్వర రావు , మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి భూమా నరసింహ రెడ్డి , రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా కృష్ణ రెడ్డి ,మాజీ ఎంపిపి లు వేగినాటి ఓసుర రెడ్డి ,కడప వంశీధర్ రెడ్డి,రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సంయుక్త కార్యదర్శి చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,మండల కన్వీనర్లు ఏరువ రంగా రెడ్డి,యేలం మురళి కృష్ణ,బత్తెం ఓబుల్ రావు ,మానం బాలి రెడ్డి మరియు నాయకులు పాల్గొన్నారు.

21 వార్డు ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి ఎన్నికల ప్రచారం లో బీజేపీ నాయకులు



గిద్దలూరు జన సంఘర్షణ అక్టోబర్ 29:- మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణ మున్సిపల్ ఎన్నికల 21 వ మున్సిపల్ ఎన్ డి ఏ కూటమి కౌన్సిలర్ అభ్యర్థి దేమా ఆదిలక్ష్మమ్మ మోడంపల్లి లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పి వి కృష్ణా రావు ప్రజలను కలుస్తూ ఇంటింటి ప్రచారం చేస్తూ శ్రీమతి దేమా ఆదిలక్ష్మమ్మ సైకిల్ గుర్తు కు ఓటు వేసి అఖండ విజయం అందించాలని,అలాగే గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి డాక్టర్ జె వి నారాయణ కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అప్పుడే గిద్దలూరు పట్టణ సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని,గిద్దలూరు పట్టణము మోడల్ మున్సిపాలిటీ గా రూపొందుతుందని ప్రజలకు వివరించారు . ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పి శెట్టి ఉదయ్ శంకర్, గిద్దలూరు రూరల్ మండలం అధ్యక్షులు కె వెంకటేశ్వర రెడ్డి, అర్థవీడు మండల అధ్యక్షులు కె వీరయ్య పాల్గొనడం తో ఆదిలక్ష్మమ్మ విజయం నల్లేరు మీద నడక అని ప్రజలు దీవనల మధ్య ప్రచారం జరిగింది.

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 59 వ డివిజన్ సిపిఎం అభ్యర్థి ప్రచార కార్యక్రమం



ఒంగోలు జన సంఘర్షణ 2026 అక్టోబర్ 29 : ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ 59వ డివిజన్ సిపిఎం అభ్యర్థి గంధ వల్ల బాలకృష్ణగెలుపును కాంక్షిస్తూ డివిజన్లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా సిపిఐ ఎం జిల్లా కార్యదర్శిఎస్కే మాబు మాట్లాడుతూగంధ వల్ల బాలకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డివిజన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు రాష్ట్రంలో అధికార పార్టీ దురాగతాలు అధికమయ్యాని ఎన్నికల్లో దౌర్జన్యాలు చేస్తూ ఏకగ్రీవాల కోసం ప్రయత్నాలు చేస్తూ ప్రతిపక్ష పార్టీల మీద దాడి చేస్తున్నారన్నారు . 59 డివిజన్లో సిపిఎం పార్టీ 30 సంవత్సరాల నుంచి పని చేస్తున్నా రు ప్రజా సమస్యలు మంచినీళ్ల కాలువలు కరెంటు సమస్యలపై పనిచేశారు రాష్ట్ర ప్రభుత్వం విధించిన రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రతిసంవత్సరం ఇంటి పనులు పెంచడాన్ని తీవ్రంగా ఖండించారు సిపిఎం గెలిస్తే దీనికి వ్యతిరేకంగా పోరాడుతామని చెప్పారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీకి ఓటు వేయాలని కోరారు ఈ ర్యాలీలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు జీ రమేష్ ఎన్ వీరాస్వామిశాఖ కార్యదర్శి లు వి మాలకొండయ్యజి భీస్మాచారి జి ఆదిలక్ష్మి . అబ్బూరి లక్ష్మీనారాయణ ఎం సుబ్బారెడ్డి దారా వెంకటేశ్వర్లు ఆర్ పెంచల కొండయ్యమారెళ్ళ సుబ్బారావు సిపిఎం నాయకులు బి. ముసలారెడ్డి ఎం శ్రీనివాసరావు టి భక్తసింగ్ రాజు కె రాజేశ్వరి జి కళ్యాణిఎస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు ధన్యవాదములతో జి రమేష్ సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు



గిద్దలూరులో మున్సిపల్ ఎన్నికల వేళ ముమ్మర తనిఖీలు

గిద్దలూరు జన సంఘర్షణ అక్టోబర్ 29 :- గిద్దలూరులో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా విజిలెన్స్ అధికారి ఎన్. అశ్వనీ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు, అనధికార నగదు ఇతర వస్తువుల రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రధాన రహదారులు, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద స్థానిక పోలీసులతో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు విజిలెన్స్ అధికారి ఎన్. అశ్వనీ కుమార్ తెలిపారు. ఎన్నికల తనిఖీలు మునుముందు మరింత కఠినతరం చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.



Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co